neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 23 మంగళవారం జూన్ 2026 సంపుటి : 21 సంచిక :282 పేజీలు 12 వెల : 5/-

## సింఎం హోదాలో విజయ్ తొలి పుట్టినరోజు

- శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ, సినీ ప్రముఖులు
- ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ, రాహుల్, స్టాలిన్ , పవన్ శుభాకాంక్షలు






# దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మారుపాక సురేష్ గౌడ్ నియామకం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మారుపాక సురేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ ) అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.?దేవరకొండ మండలం తాటికల్ గ్రామపంచాయతీకి చెందిన మారుపాక సురేష్ గౌడ్ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు. ఆయన గత ఏడు సంవత్సరాలుగా మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ బలోపేతానికి కృషి చేశారు. సురేష్ గౌడ్ రాజకీయ నేపథ్యం కుటుంబ పరంగా కూడా ఎంతో విశిష్టమైనది. ఆయన తండ్రి నారయ్య గౌడ్ తాటికల్ గ్రామపంచాయతీకి వరుసగా మూడుసార్లు సర్పంచ్‌గా ఎన్నికై ప్రజలకు విశేష సేవలు అందించారు. అలాగే, సురేష్ గౌడ్ సతీమణి అరుణ, 2019 నుండి జెడ్పిటిసి సభ్యురాలిగా ప్రజాక్షేత్రంలో సేవలందిస్తున్నారు. తన నియామకం పట్ల మారుపాక సురేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ బాధ్యతను కల్పించిన అధిష్టానానికి, తనపై నమ్మకం ఉంచిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో మార్గదర్శకులుగా నిలిచిన సీనియర్ నాయకులు జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సిరాజ్ ఖాన్, హనుమంతు వెంకటేష్ గౌడ్ మరియు తనను ప్రోత్సహించిన పార్టీ శ్రేణులందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.?మండల స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ప్రజల సమస్యలపై పోరాడేందుకు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని నూతన అధ్యక్షుడు సురేష్ గౌడ్ హామీ ఇచ్చారు.



# రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

- యూరియా ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి
- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరిక

**అమరావతి,జూన్22నీలగిరి వార్త:**

రైతులను ఇబ్బంది పెడితే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, కంపెనీలపై కూడా చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఖరీఫ్-2026 ఎరువుల లభ్యత, పంపిణీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల కంపెనీ, అసోషియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. యూరియా, డీఏపీతో కాంప్లెక్స్ ఎరువుల బలవంతపు విక్రయాలు ఆపాలన్నారు. మిగతా 2లో...

# చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దొండేటి మల్లారెడ్డి నియామకం.

**చందంపేట దేవరకొండ నీలగిరి వార్త**

చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా దొండేటి మల్లారెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు నియామక ఉత్తర్వులను పార్టీ శ్రేణులు వెల్లడించాయి.?దొండేటి మల్లారెడ్డికి రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. ఆయన 2006లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తూ, 2019 మరియు 2024లో వరుసగా కోరుట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికై, నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నారు.?కృతజ్ఞతలు తెలిపిన నూతన అధ్యక్షుడు:మండల అధ్యక్షుడిగా తనను ఎంపిక చేసినందుకు దొండేటి మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే బాలు నాయక్ కి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, మరియు తనను నమ్మి అండగా నిలుస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను” అని అన్నారు.?పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని మల్లారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ పార్టీని పటిష్టం చేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు.



# లక్నోలో భారీ అగ్నిప్రమాదం..!

- కోచింగ్ సెంటర్‌లో మంటలు..14మంది దుర్మరణం
- తోణమే చర్యలకు దిగిన యూపి సింఎం యోగి
- ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి

**లక్నో,జూన్22నీలగిరి వార్త:**



ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీ గంజ్ జిల్లా పూర్నియా ప్రాంతంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమా దం జరిగిన సమయంలో కోచింగ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనం మొత్తం దట్ట మైన పొగతో నిండిపోయింది. దీంతో లోపల ఉన్న విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలు స్తోంది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ భవనంలో కోచింగ్ సెంటర్‌తో పాటు పలు దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఐదుగురు నుంచి ఏడుగురు విద్యార్థులు భవనం నుంచి దూకినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, చికిత్స అంది స్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఎనిమిది ÷రిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు భవనంలో చిక్కుకుపోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం బస్సును అందజేసిన ఈ ఎల్ వి భాస్కర్

**కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లోనూ నాణ్యమైన విద్య**

**పభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఈఎల్వీ ఫౌండేషన్ అండగా ఉంటుంది: చైర్మన్ భాస్కర్**

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 22:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఈఎల్వీ ఫౌండేషన్ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. విద్యార్థుల రవాణా సౌకర్యార్థం నల్గొండ జిల్లా గట్టుపల్ జిల్లా పరిషత్ పాఠశాల కు 40 లక్షల సొంత నిధులతో విరాళంగా బస్సును పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల కల్పనే తన జీవిత లక్ష్యమని భాస్కర్ పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా నేడు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.”గుడికి చేసిన సహాయం పుణ్యాన్ని ఇస్తే, బడికి చేసిన సహాయం సమాజానికి వెలుగునిస్తుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసే సేవ ఎప్పటికీ గుర్తుండిపోతుంది” అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను అభ్యసించేందుకు ఈ బస్సులు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

?అలాగే బడి ఈడు పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి చిన్నారికి విద్య హక్కుగా అందేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలలకు రెండు బస్సులను అందజేసిన ఈఎల్వీ ఫౌండేషన్ సేవలను ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. విద్యారంగంలో ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ సందర్భంగా భాస్కర్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, ఎంఈఓ అమృతా దేవి,మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్,ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగదిండ్ల అశోక్, తేరటుపల్లి సర్పంచ్ లు సింగం వెంకటేశం, శేరిగూడెం సర్పంచ్ పంకర్ల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ గౌరిగే సత్తయ్య, బండారు చంద్రయ్య, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్న కిషోర్, వార్డు సభ్యులు బావండ్ల శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం, పున్న ఆనంద్, నారని జగన్నాథం, ఉపాధ్యాయులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# సర్' పట్ల అప్రమత్తత అవసరం : గంటా

**విశాఖ/మధురవాడనీలగిరి వార్త**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్.) పట్ల ప్రతి ఒక్క కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని మండల, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులతో వివిధ అంశాలపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగ ఓట్లు ఉంచాలన్న వైసీపీ నాయకుల ప్రయత్నాలను అడ్డుకోవాలని, అదే సమయంలో నిజమైన 1989 ఎన్నికల్లో 9 ఓట్లతో అనకాపల్లి ఎంపీగా పెతకంశెట్టి అప్పలనరసింహం ఓటమి, ఇటీవల తమిళనాడు ఎన్నికల్లో ఎమ్మెల్యే ఒకే ఒక్క ఓటుతో సాధించిన గెలుపును ఉదహరించారు. సక్రమంగా పని చేయని బి.ఎల్.ఓ.ల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు.

**30 న మెగా జాబ్ మేళా**

ఈనెల 30 న పీఎం పాలెం సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గురించి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని గంటా కోరారు. భీమిలిలో ఐటీ, టూరిజం, హౌసింగ్ తదితర ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో ఉద్యోగ కల్పనపై యువతలో చాలా అంచనాలున్నాయని ఆల్లడించారు. పార్టీ తరపున అందరూ తమ ప్రాంతాలకు చెందిన యువతకు మేళా గురించి తెలియజేయాలని అన్నారు.

**2 ఏళ్ల విజయాన్ని ఇంటింటికీ చెప్పాలి**

రెండేళ్ల కూటమి ప్రభుత్వ అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రతి ఇంటికి వివరించాలని గంటా అన్నారు. 45 రోజుల పాటు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు ఇవ్వడంతో పాటు సాధించిన విజయాలు తెలియజేయాలన్నారు. ఈ నెల 25 న భీమిలి మండలం అన్నవరం గ్రామం నేఋలను కార్యోన్ముఖులను చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో రోజూ 30 ఇళ్లకు వెళ్లి, రెండేళ్ల పాలనపై వారి అభిప్రాయాలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పార్టీ నేతలు చిక్కాల విజయ్ బాబు, కసిరెడ్డి దామోదరరావు, పిల్లా వెంకట్రావు, తాత్రాజు అప్పారావు, సరగడ అప్పారావు, కోర్మాన సూరిబాబు, జీరు సత్యం, గొలగాని నరేంద్ర, పాసి నరసింగ రావు, నాగోతి సత్యనారాయణ, గరే గుర్నాథ్, కానూరు అచ్యుతరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, పంచదార్ల శ్రీనివాస్, మన్యాల సోంబాబు, లొడగల అప్పారావు, కురుమిన లీలావతి, మామిడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన !

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. చినుకు పడడమే కష్టంగా మారింది. నైరుత ప్రవేశించినా చుక్కనీరు చిక్కలేదు. భూములు తడవలేదు. వ్యవసాయం పూర్తిగా పడకేసింది. నదులు నోరెళ్లబెట్టాయి. భూగర్భజలాలు అడుగంటాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సాగు ఎలా ఉన్నా తాగునీటికి తీవ్ర కటకట ఏర్పడేలా ఉంది. కృష్ణా,గోదావరి నదులు వట్టిపోయాయా అన్నట్లుగా మారాయి. ఈ పాటికి గోదావరిలో ఎగువ నుంచి నీరు వచ్చేది. దీంతో సాగు సాగేదెలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో పంటల ఎంపికపై తీసుకునే నిర్ణయాలు విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని వాతావరణ శాఖ తెలియచేస్తోంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రభావం ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. అయితే వాతావరణ పరిస్థితులు నిరంతరం మారుతుంటాయని, రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితిలో మెరుగుదల సంభవించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రైతాంగం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మృగశిర కార్తెతో పాటు ఖరీఫ్ సీజన్‌పై ఆశలు పెట్టుకుంది. జూన్ తొలి వారం నుంచే నాగలి పట్టి, నారుమళ్లు పోసి, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. అయితే సాధారణంగా కనిపించే నైరుతి వర్షపాత చురుకుదనం ఈసారి అనేక ప్రాంతాల్లో కనిపించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. వాతావరణ మార్పుల కారణంగా నైరుతి రుతుపవనాల పురోగతిపై ప్రభావం చూపుతున్నాయి. భారత వాతావరణ శాఖకు సంబంధించిన గణాంకాలను ఉటంకిస్తూ ప్రచురితమైన నివేదికల ప్రకారం, వ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలోనూ వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్య మవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

## బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్

### భార్యాభర్తలు మృతి

**నిజామాబాద్,జూన్22నీలగిరి వార్త :**

నిజామాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ తీగలు తగడంలో భార్యాభర్తలు ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ముగ్గురు పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. బోధన్ మండలం ఉట్‌పల్లి గ్రామానికి చెందిన దంపతులు రత్నావత్ సంజీవ్(45), జ్యోతి (41) బట్టలు ఉతికి ఆరేస్తుండగా బట్టలు ఆరవేసే తీగకు కరెంట్ వైర్లు తగిలి విద్యుత్ సరఫరా జరిగింది. దీంతో విద్యుదాఘాతానికి గురై వారిద్దరూ అక్కడే దుర్మరణం చెందారు. వారి ముగ్గురు పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. భార్యాభర్తల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక క్వారీ మార్చాలంటూ కలెక్టర్‌కు వినతి

**కరీంనగర్,జూన్22( తూర్పు ఉదయం):**

వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి పేరుమీద ఉన్న ఇసుక క్వారీని కొండపాకకు మార్చాలని కొండపాక ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కరీంనగర్ కలెక్టర్ చిత్రామిశ్రాను కోరారు. ఈ మేరకు వారు సోమవారం ప్రజావాణి కలెక్టర్ చిత్రమిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపాక రెవెన్యూ పరిధిలోని మానేరువాగుపై ఇసుక క్వారీ ఏర్పాటు చేసి పోతిరెడ్డిపల్లి పేరు మీద నడుపుతున్నారని అన్నారు. దీంతో కొండపాక గ్రామస్తులమైన తాము ఉపాధి కోల్పోతున్నామని, పోతిరెడ్డిపల్లి నుండి కొండపాక పేరుమీద మార్చి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పూరెళ్ల కుమార్, వార్డు సభ్యులు దాట్ల శ్రీనివాస్, కత్తి సురేష్, కొలుగూరి రాజేశ్, కే తిరుపతి, నల్లగాశ కుమారస్వామి, కాసర్ల అనిల్, పాల్గొన్నారు.

## నిరుద్యోగానికి తోడు..ఆర్థిక సమస్యలు

### ఉరేసుకుని యువకుడు బలవన్మరణం

**నిజామాబాద్,జూన్22నీలగిరి వార్త**

ఎంబీఏ విద్య పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగం లభించకపోవడం, ఉండడానికి సొంత ఇల్లు కూడా లేకపోవడంతో మానసికంగా బాధపడుతూ ఓ యువకుడు మనస్థాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన దోమ్మటి నితిన్ గౌడ్ (27) తమ గ్రామంలో సొంత ఇల్లు లేకపోవడం, అలాగే ఎంబీఏ విద్య పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగం లభించకపోవడంతో మానసికంగా బాధపడుతూ ఉండేవాడని స్థానికులు తెలిపారు. కాగా సోమవారం లోంక గుడి కి వెళ్తున్నానని ఇంటి నుండి తన ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. అనంతరం లోంక తండా దాటిన తర్వాత రోడ్డుపై తన బైకు నిలిపి సమీప అటవీ ప్రాంతంలో టేకు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## బోధన్ మున్సిపాలిటీలో కౌన్సిలర్ల నిరసన

### మూడు నెలలయినా సమావేశం పెట్టనందుకు ఆవేదన

**నిజామాబాద్,జూన్22( తూర్పు ఉదయం):**

బోధన్ పట్టణంలోని మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటై ముడు నెలలు గడుస్తున్నా సమావేశం నిర్వహించడం లేదని బోధన్ మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్ ఇలియాజ్ అలీ ఆధ్వర్యంలో ఎంఐఎం కౌన్సిలర్లు కార్యాలయం ఆవరణలో టెంట్ వేసి కుర్చీలలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పాలక వర్గం ఏర్పాటై మూడునెలలు పూర్తయినా నెలవారీ సమావేశాలు నిర్వహించడం లేదని మండిపడ్డారు. అంతేకాకుండా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారు కూడా స్పందించడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు విన్నవించామని ఆయన స్పందించకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ లో సమావేశలు నిర్వహించని కారణంగానా తామే కార్యాలయం ఆవరణలో టెంట్, కుర్చీలు వేసి అధికారులను ఆహ్వానించామన్నారు. అధికారులు ఇక్కడకు కూడా రాక పోవడంతో తమ సమస్యలతో కూడిన వినతిపత్రం ఖాళీ కుర్చీకి అందచేసి నిరసన వ్యక్తం చేశారు. అధికారుల వైఫల్యం కారణంగా సమస్యల పరిష్కారం లో వార్డుల్లో ప్రజలకు ఏం చెప్పాలో తెలియక వార్డుల్లో తిరగడం కూడా మానివేశామని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ సమావేశాలు నిర్వహించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు హెచ్చరించారు.

## పిల్లకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యా యత్నం

### పిల్లలు మృతి...చావు బతుకల్లో తల్లి

**ఖమ్మం,జూన్22నీలగిరి వార్త**

:స్వగ్రామానికి మకాం మార్చే విషయంలో భర్తతో ఓ భార్య పడిన ఘర్షణ చివరికి వారి పిల్లల ప్రాణాలను తీసేదాకా వెళ్లిన ఘటన ఖమ్మం జిల్లా కేంద్రంలో వెలుగుచూసింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు .. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ గుర్రాలపాడుకు చెందిన బొబ్బిలి లింగరాజు, స్వాతి దంపతులు కొద్ది నెలలుగా ఖమ్మం శ్రీటౌన్ గాంధీనగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి వేదక్‌కుమార్ (7), తనీశ్ (4) అనే కుమారులున్నారు. లింగరాజు ఓ సెల్‌ఫోపలేనని, ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకోవాలని లింగరాజుకు సెల్‌ఫోన్ షాపు యజమాని చెప్పాడు. లింగరాజు ఇదే విషయాన్ని భార్యకు చెప్పాడు. స్వగ్రామానికి వెళ్లి వేరే పనిగొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భర్తపై కోపం పెంచుకున్న భార్య.. శనివారం లింగరాజు ఇంట్లో లేని సమయం చూసి.. బిస్కెట్లకు ఎలుకలమందు పూసి పిల్లలకు తినిపించింది. అనంతరం ఏమీ తెలియనట్టు భర్తకు ఫోన్ చేసింది. పిల్లలకు వాంతులు అవుతున్నాయని, త్వరగా ఇంటికి రావాలని చెప్పింది. దీంతో హుటాహుటిన ఓ మెడికల్ షాపునకు వెళ్లిన లింగరాజు.. వాంతులు తగ్గేందుకు ఓ సిరప్ తీసుకొని ఇంటికి వచ్చాడు. పిల్లలకు తాగించి పడుకోబెట్టాడు.విష ప్రభావంతో పెద్ద కుమారుడు వేదక్‌కుమార్ నిద్రలోనే కన్నుమూశాడు. చిన్న కుమారుడు తనీశ్‌కు ఆదివారం ఉదయం వాంతులు కావడంతో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ మరణించాడు. పిల్లల పరిస్థితి విషమిస్తున్న తరుణంలో స్వాతి సైతం ఎలుకలమందు తినడంతో స్థానికులు ఆమెను దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. ఖమ్మం శ్రీటౌన్ పోలీసులు విచారణ చేపట్టారు. ఫాదర్స్‌డే రోజున ఓ తండ్రి తన పిల్లలను కోల్పోవడం విషాదాన్ని మిగిల్చింది.

## ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

### రైతుల ప్రయోజనాలు కాపాడి తీరుతాం

### నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్,జూన్22నీలగిరి వార్త ):**

తెలంగాణ హక్కుల పరిరక్షణెళి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ట్రిబ్యునల్, బోర్డులు, అంతర్రాష్ట్ర సమావేశాల్లో తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని చెప్పారు. చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్ని అయినా తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. తెలంగాణ రైతుల హక్కులు, సాగునీటి భద్రత కోసం ప్రభుత్వం అన్ని వేదికలపై పోరాడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యాం.. ఇంటింటా సంక్షోభం

### ప్రజలను విస్మరించి పార్టీ పెద్దల కోసం పాలన

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

**హనుమకొండ,జూన్22( తూర్పు ఉదయం):**

బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను ఆదుకుంటే... కాంగ్రెస్ నేతలు వారి పెద్దలను చూసుకుంటున్నారని, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్దాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమర్శించారు. మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని... అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రమంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు. 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు... అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామీలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్దాలు తప్ప ఏమీ లేవని మాజీ మంత్రి విమర్శించారు. ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం తప్పదని మొదటినుంచీ చెబుతున్నామని అన్నారు. వంద సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్.. రాష్ట్రానికి వంద పైసలైనా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే.. డబ్బుల సంచులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఎగొట్టి, యూరియా కోసం లైన్‌లలో నిలబడే పరిస్థితికి రైతులను తీసుకొచ్చారన్నారు. 30 నెలల్లో వినాశనం జరిగిందని.. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఎపిలో పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

### అప్రమత్తం చేసిన విపత్తు నిర్వహణ శాఖ

**అమరావతి,జూన్22నీలగిరి వార్త**

ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ మేరకు ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు సంస్థ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వర్షంతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 నాటికి రుతుపవనాల పురోగతి ఉంటుందని అంచనా వాతావరణ శాఖ వేసింది. మరోవైపు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిడుగుపాటు ముప్పు ఉన్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్, బహిరంగ ప్రదేశాల్లో నిలబడవద్దని హెచ్చరించారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మానవతావాది యాచారపు వెంకటేష్ గౌడ్ ను సన్మానించిన ఎల్ఐసీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్

**దేవరకొండ నీలగిరి వార్త**


వ్యాపార రంగంలో విశేష నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూనే, పదిమందికి ఉపాధి కల్పిస్తూ, సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుండే మంచి మనసున్న వ్యక్తి యాచారపు వెంకటేష్ గౌడ్ ను ఎల్ఐసీ మలక్‌పేట సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ కొనియాడారు. ?దేవరకొండ మండలం ఇదంపల్లి గ్రామానికి చెందిన ఫైర్ సేఫ్టీ సివిల్ కాంట్రాక్టర్ యాచారపు వెంకటేష్ గౌడ్, సోమవారం మలక్‌పేటలోని ఎల్ఐసీ కార్యాలయంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాము చౌహాన్, వెంకటేష్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

**స్నేహబంధం - ఆత్మీయ పలకరింపు:**

ఈ సందర్భంగా రాము చౌహాన్ మాట్లాడుతూ, "వెంకటేష్ గౌడ్ నాకు చిరకాల మిత్రుడు. నేను హైదరాబాద్ బదిలీపై వచ్చిన సందర్భంగా నన్ను కలవడానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. వ్యాపార రంగంలో ఎన్నో విజయాలు సాధిస్తూ, తోటి వారికి ఉపాధి కల్పిస్తున్న వెంకటేష్ గౌడ్ మరింత వ్యాపార అభివృద్ధి కొనసాగించాలని ఆకాంక్షించారు.

**రాము చౌహాన్ సేవా తత్వం అభినందనీయం:**

మిత్రుడు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, రాము చౌహాన్ కేవలం ఒక ఉద్యోగిగా మాత్రమే కాకుండా, సేవా తత్పరత కలిగిన వ్యక్తి అని పేర్కొన్నారు. తోటి ఉద్యోగులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల పట్ల ప్రేమ, ఆప్యాయత చూపే రాము చౌహాన్, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



## జనసేన నేతలకు మతి భ్రమించింది: వైఎస్సార్‌సీపీ నేత జమ్మలమడక నాగమణి మండిపాటు

### జగన్‌కు సవాల్ చేసే స్థాయి నానాజీకి ఉందా?

### పవన్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారో ముందు చెప్పండి

### కూటమి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే అసందర్భ సవాళ్లు

**కాకినాడ రూరల్, జూన్ 22**

**నీలగిరి వార్త**

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనసేన నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసిన ఆమె, జగన్ ఎక్కడి నుంచి పోటీ చేయాలో చెప్పే స్థాయి పంతం నానాజీకి లేదని స్పష్టం చేశారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో నానాజీ విసిరిన సవాళ్లను ఖండిస్తూ, కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, ఆ అసంతృప్తి నుంచి జనం దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. ?మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల్లోనూ పులివెందుల నుంచే పోటీ చేస్తారని, ఈ విషయాన్ని తమ పార్టీ నేతలంతా ఖచ్చితంగా చెప్పగలరని నాగమణి పేర్కొన్నారు. జగన్‌కు సవాళ్లు విసిరే ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్నికల్లో ఎక్కడెక్కడ పోటీ చేశారో నానాజీ గుర్తు చేసుకోవాలన్నారు. 2019 ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసి వైఎస్సార్‌సీపీ నేతల చేతిలో పవన్ ఓడిపోయిన విషయాన్ని విస్మరిస్తే ఎలా అని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో సైతం చివరి నిమిషం వరకు భీమవరం, గాజువాక, విజయవాడ తూర్పు, పిఠాపురం నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్ ఎన్నిసర్వేలు చేయించుకున్నారో, ఎక్కడ నుంచి పోటీ చేయాలనే దానిపై ఎంత సందిగ్ధంలో ఉన్నారో రాష్ట్ర ప్రజలంతా గమనించారని గుర్తు చేశారు. జగన్‌ను కాకినాడ





రూరల్‌లో పోటీ చేయాలని సవాల్ చేస్తున్న నానాజీ, వచ్చే ఎన్నికల్లో మీ పార్టీ అధినేత ఎక్కడి నుంచి పోటీ చేస్తారో ముందుగా చెప్పగలరా అని నిలదీశారు. ?వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాపు నాయకులను 'రెడ్డి కాపులు' అంటున్న నానాజీ వైఖరిని తప్పుబడుతూ, మరి కూటమి పార్టీల్లోని నేతలను 'కమ్మ కాపులు' అని అభివర్ణించాలా అని నాగమణి ప్రశ్నించారు. అసలు రాష్ట్ర రాజకీయాల్లో కులాల ప్రస్తావనను అత్యధికంగా తెరపైకి తెచ్చింది పవన్ కళ్యాణ్ కాదా అని ఆమె ఆక్షేపించారు. పార్టీ పెట్టిన అతి తక్కువ కాలంలోనే అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని, తొలి ఎన్నికల్లోనే 5 లక్షలకు పైగా ఓట్ల భారీ మెజారిటీతో ఎంపీగా గెలిచి దేశ రాజకీయాల్లో రికార్డు నెలకొల్పిన ఘనత ఆయనదని కొని యాడారు. ఇప్పటికైనా కల్లబొల్లి మాటలతో కాలయాపన చేయడం మాని, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించాలని పంతం నానాజీకి నాగమణి హితవు పలికారు.

## కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా వీరమల్ల శ్రీశైలం గౌడ్ నియామకం

### ఎమ్మెల్యే సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 22:**

కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల్ మండలాధ్యక్షుడిగా తేరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ్ నియమితులయ్యారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పున్న కైలాస్ నేత సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.?ఈ సందర్భంగా వీరమల్ల శ్రీశైలం గౌడ్ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కైలాస్‌తో పాటు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకు సాగుతానని చెప్పారు.అలాగే ఎమ్మెల్యే సహకారంతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మండల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. శ్రీశైలం గౌడ్ నియామకంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఆపదలో ఉన్నవారికి అండగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్

### అనారోగ్య తల్లి, కుమారుడికి ఆర్థిక సాయం, మెరుగైన వైద్య సేవలుకు హామీ

**రామచంద్రపురం, జూన్ 22**

**నీలగిరి వార్త**

:మానవతా దృక్పథంతో ప్రజలకు అండగా నిలుస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ మరోసారి తన సేవా తత్వాన్ని చాటుకుంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తల్లి, కుమారుడికి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటారు. రామచంద్రపురం మండలం నరసాపురపు పేట గ్రామానికి చెందిన రెడ్డి వరలక్ష్మి బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతుండగా, ఆమె కుమారుడు సాయి కృష్ణ కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం కొనసాగించలేని పరిస్థితిలో ఉన్న వారు తమకు సహాయం చేయాలని కోరుతూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం వెంటనే స్పందించి మందుల ఖర్చుల నిమిత్తం రూ.5,000 నగదు సహాయంతో పాటు బియ్యం అందజేశారు. అంతేకాకుండా వారికి అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ



ఇచ్చారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ లక్ష్యం. పేదలు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదు. అవసరమైన వారికి ఎల్లప్పుడూ మా సహాయం అందుబాటులో ఉంటుంది అని తెలిపారు. సహాయం కోసం విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి ఆర్థిక చేయూత అందించిన వాసంశెట్టి సత్యంకు రెడ్డి వరలక్ష్మి, సాయి కృష్ణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలను స్థానికులు అభినందించారు.

## కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

### విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,

రామచంద్రపురం డివిజన్ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థ ల్లో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో పీ.డీ.ఎస్.యు . మరియు తల్లిదండ్రులు ఆధ్వర్యంలో రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) గారికి వినతిపత్రం అందించారు. ఆర్డీవో మేడం స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . ట్యూషన్ ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫారాలు, రవాణా, హాస్టల్, ప్రత్యేట్టం--1983 ప్రకారం కాపిటేషన్ ఫీజులు, డొనేషన్లు వసూలు చేయడం నేరమని గుర్తు చేశారు. 2019లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన APSERMC, APHERMC కమిషన్లు ఫీజుల ఆర్ టి ఈ 12 (1) జ ద్వారా జాయిన్ అయినా విద్యార్థులకు పెండింగ్ ఉన్న ఫీజులను విడుదల చేయాలని అన్ని రకాల ఫీజుల్ని రద్దు చేయాలి ఈ సమస్యలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించి, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు ఆర్డీవో గారికి వినతిపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో వెంటపల్లి , చింత రాజారెడ్డి, తల్లిదండ్రులు శివ,రవి , ఉదయ్, నాగరాజు. పార్థు తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ రైస్ నియామకం

**దేవరకొండ నీలగిరి వార్త**



కాంగ్రెస్ పార్టీ దేవరకొండ పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ రైస్ నియమితులయ్యారు. సుదీర్ఘకాలంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న ఆయనకు ఈ బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.రాజకీయ ప్రస్థానం - విశేషాలు:పార్టీలో ప్రస్థానం: మహమ్మద్ రైస్ 2006 నుండి యూత్ కాంగ్రెస్ సభ్యునిగా పార్టీలో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారు.?ఎన్నికల పోరాటం: 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలైనప్పటికీ, ఏమాత్రం నిరుత్సాహపడకుండా ప్రజల్లోనే ఉంటూ సేవ చేశారు.విజయ పరంపర: ప్రజల మద్దతుతో 2019లో నాలుగో వార్డు నుండి కౌన్సిలర్‌గా 575 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. అనంతరం 2025లో వరుసగా రెండోసారి అదే వార్డు నుండి 478 ఓట్ల ఆధిక్యంతో కౌన్సిలర్‌గా ఎన్నికై, హ్యాట్రిక్ విజయం దిశగా తన ప్రజా సేవను కొనసాగిస్తున్నారు.?కుటుంబ సహకారం: రైస్ సతీమణి షేక్ సమీనా గతంలో కో-ఆప్షన్ సభ్యురాలిగా పనిచేసి పార్టీకి తనవంతు సహకారం అందించారు.తన నియామకం పట్ల మహమ్మద్ రైస్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీస్సులతో ఈ పదవి దక్కడం తన అదృష్టమని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన పున్న వెంకటేష్, ఆలంపల్లి నరసింహ, సిరాజ్ ఖాన్, వేణుధర్ రెడ్డి మరియు మహమ్మద్ యూనుస్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కాసర్ల వెంకటేశ్వర్లు నియామకం

**దేవరకొండ నీలగిరి వార్త**



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ దేవరకొండ నియోజకవర్గం మండలాలలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను సోమవారం ఎన్నిక చేశారు. కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కొండమల్లేపల్లి మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు పేరును ప్రకటించారు.ఈ సందర్భంగా కాసర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న నన్ను పార్టీకి చేసిన సేవలను గుర్తించి కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.పాత కొత్త తేడా లేకుండా అందరిని కలుపుకొని పోతూ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రతి గడపకు చేర్చే బాధ్యత తీసుకుంటానన్నారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులు అందరూ ఏకతాటిపై ఉండి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేద్దాం అన్నారు. నా ఎన్నికకు సహకరించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ అధ్యక్షులు వేమన్ రెడ్డి తో పాటు పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## "గ్యాస్ వంటనూనెను జాగ్రత్తగా వాడదాం -- దేశ సంపదను కాపాడదాం".

**కాకినాడ , నీలగిరి వార్త జూన్ 22:**

భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా, కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో "గ్యాస్ ౘ వంటనూనెను జాగ్రత్తగా వాడదాం -- దేశ సంపదను కాపాడదాం" అనే అవగాహన కార్యక్రమం ఆదివారం కాకినాడలోని ది పార్టీ ప్యాలెస్‌లో ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి నిషిధ రాజు గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ ఆర్థికాభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, గృహ అవసరాల్లో గ్యాస్ మరియు వంటనూనెను పొదుపుగా వినియోగించడం ద్వారా దేశ సంపదను పరిరక్షించవచ్చని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తులసి సాయి అపర్ణ , ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శిలు రోహిణి , సుష్మ , నాగ మల్లేశ్వరి ,జిల్లా ప్రధాన కార్యదర్శులు చోడిశెట్టి రమేష్ . ఈ ప్రోగ్రాం ఇంచార్జ్ పన్నాల లక్ష్మి సంతోషి , జోనల్ ఇంచార్జ్ పద్మ వర్మ , గోదావరి జోన్ ఇంచార్జ్ శ్రీదేవి , జిల్లా ప్రధాన కార్యదర్శిలు దొంతం శెట్టి శైలజ, బంగారు దుర్గ భవాని, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పెండెం శ్రీదేవి , గుంటూరు పద్మ , మోసాలగంటి సురేష్ , జిల్లా ట్రెజరర్ పైడా రవి , మాజీ కార్పొరేటర్ గోడి వెంకట సత్యవతి , జై సే పీ కుమారీ గోడి వెంకట్ అలాగే యువమోర్చా నాయకులు మరియు మండల ప్రెసిడెంట్లు, మండల ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా కాకినాడ జిల్లా వారు పాల్గొన్నారు.

# యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి

**హుజూర్ నగర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా,వినతి పత్రం అందజేత.**

నీలగిరి వార్త,హుజూర్ నగర్

యూరియాను పాత పద్ధతిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తూ సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్,కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లాల రాములు మాట్లాడుతూ యూరియా యాప్ వలన రైతులకు అనేక ఇబ్బందులు ఉన్నాయని,పాత పద్ధతిన యూరియా సరఫరా కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దగా చదువుకోని రైతులు ఆండ్రాయిడ్ ఫోన్ ని వాడలేని రైతులకు యూరియా సరఫరా అందటం లేదని,దాని వలన వారు బ్లాక్ మార్కెట్ ని ఆశ్రయించవలసి వస్తుందని,తక్షణమే యూరియా యాప్ ను రద్దుచేసి పాత పద్ధతిని కొనసాగించాలని వారన్నారు. యాప్ లో రైతులకు యూరియా దొరికినప్పటికీ కొన్ని షాపుల వారు ఎం ఆర్ పి రేట్ కన్నా అదనంగా వసూలు చేస్తున్నారని,వసూలు చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వారు ఆర్డిఓ ని కోరారు.యూరియా వ్యాపారులు వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా వ్యవసాయ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని వారన్నారు.ఇప్పటికే రైతుల పెట్టుబడి విపరీతంగా పెరగడంతో కేంద్ర ప్రభుత్వం ఇటువంటి కాలంలో పెంచిన ఎరువుల ధర వలన మూలిగే నక్కపై తాటి పండులా వ్యవహారం ఉందని విమర్శించారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పంటల భీమా





పథకాన్ని రూపొందించి పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతు భరోసాను ఎలాంటి షరతులు లేకుండా అన్ని ఎకరాలకు ఒకే దఫా రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి,ఎ ఐ టి యు సి అధ్యక్షుడు జడ శ్రీనివాస్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎల్లావుల రమేష్, రైతు సంఘం పట్టణ అధ్యక్ష్య, కార్యదర్శులు జక్కుల రమేష్,మామిడి నరసయ్య,మండల రైతు సంఘం నాయకులు పొనుగుబాటి వాసుదేవరావు, జెనిగ నాగమణి,

పున్నయ్య,చారి,జక్కుల శ్రీనివాస్,రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్.







దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రీ-ప్రైమరీ పాఠశాలల ఏర్పాటులో భాగంగా, దేవరకొండ మండలంలోని కేటాయించిన ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ (ఇన్‌స్ట్రక్టర్) మరియు ఆయా పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దేవరకొండ ఎంఈఓ మాతృ నాయక్ తెలిపారు.

**అర్హతలు మరియు ఇతర వివరాలు:**

ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్: ఇంటర్మీడియట్ (10o2) లేదా తత్సమాన విద్యార్హత ఉండాలి. ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ లేదా ప్రైమరీ టీచింగ్‌లో అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ఆయా: 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి (మార్కుల జాబితాను జత చేయాలి).వయోపరిమితి: నోటిఫికేషన్ తేదీ నాటికి 18 నుండి 44 ఏళ్లు ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 ఏళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్‌కు 3 ఏళ్లు మరియు దివ్యాంగులకు 10 ఏళ్ల వయోపరిమితి సడలింపు వర్తిస్తుంది.ఎంపిక ప్రాధాన్యత: అభ్యర్థుల ఎంపికలో సంబంధిత హ్యాబిటేషన్, గ్రామ పంచాయతీ, మండలం మరియు జిల్లా ప్రాతిపదికన వరుస క్రమంలో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.వేతనం: ఇవి పూర్తిగా తాత్కాలిక నియామకాలు. ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్‌కు నెలకు రూ. 8,000/- మరియు ఆయాకు నెలకు రూ. 6,000/- చొప్పున విద్యా సంవత్సరంలో 10 నెలల పాటు గౌరవ వేతనం చెల్లించబడుతుంది.

**దరఖాస్తు విధానం:**

ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను 22.06.2026 నుండి 26.06.2026 సాయంత్రం 4.00 గంటల లోపు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించవలెను. దరఖాస్తు ఫారమ్‌లను ‘ సవశీఎశ్రీశీస్త్రంజూశ్రీ అఖశ్రీస్త్రశీఅసఖ’ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పాఠశాలల జాబితా కూడా అందుబాటులో ఉంది.

# గట్టుప్పల్‌లో భూ అక్రమాల కలకలం.. తహశీల్దార్, సర్వేయర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపణ**

**తహశీల్దార్, ప్రైవేట్ సర్వేయర్ కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారని మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం విమర్శ**





గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 22 :

గట్టుప్పల్ మండలంలో భూ సర్వేలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, రిజిస్ట్రేషన్ల వ్యవహారాల్లో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. మండల తహశీల్దార్ రాములు, ప్రైవేట్ సర్వేయర్ బొడ్డుపల్లి అశోక్‌లపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గట్టుప్పల్ గ్రామానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములు, వ్యవసాయ భూములకు సంబంధించిన సర్వే ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపించారు. సర్వే నంబర్--2కు సంబంధించిన భూమిలో తప్పుడు సర్వే నివేదిక రూపొందించి, 30 గుంటల మిగులు భూమి ఉన్నట్లు చూపించారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా కొందరు ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.?గతంలో ప్రభుత్వ భూమిగా నమోదైన సర్వే నంబర్--7 భూమిని తప్పుడు రికార్డులు, సర్వే నివేదికలతో సర్వే నంబర్--2లో భాగంగా చూపిస్తూ ప్రభుత్వ ఆస్తులను కాజేసే ప్రయత్నం జరుగుతోందని వెంకటేశం ఆరోపించారు. ఈ వ్యవహారంలో తహశీల్దార్, సర్వేయర్ కుమ్మక్కై ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేరిట మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు.?అంతేకాకుండా సర్వే నంబర్లు 158, 159లోని వ్యవసాయ భూములను ఇండ్ల ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు అనుకూలంగా రిజిస్ట్రేషన్లు నిర్వహించారని, నాలా (చీూూా) ప్రొసీడింగ్స్ జారీ చేశారని ఆరోపించారు. వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసం వినియోగించేలా అధికారులు వ్యవహరిస్తున్నారని

మండిపడ్డారు. గట్టుప్పల్ మండలంలో జరుగుతున్న భూ వ్యవహారాలపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫిర్యాదుపై కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చినట్లు వెంకటేశం తెలిపారు.

?

## గరుడాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అంకితభావంతో విరాళాల వెల్లువ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ వేదికగా నిర్మితమవుతున్న ప్రతిష్టాత్మక ‘గరుడాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం’ నిర్మాణ పనులకు భక్తుల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ దేవాలయ నిర్మాణంలో భాగస్వాములవుతూ, దైవచింతనతో పలువురు దాతలు తమ వంతు ఆర్థిక సహకారాన్ని అందించారు.సోమవారం దేవాలయ కమిటీ సమక్షంలో విరాళాలు అందజేసిన ప్రముఖ దాతల వివరాలు:?పులిపాటి సందీప్ కుమార్ (సన్ని) మాధురి (దేవరకొండ): రూ. 2,16,116/- కోత్త మర పూర్ణచందర్ రావు పద్మావతి (దేవరకొండ): రూ. 1,16,116/- బికూమాండ్ల లక్ష్మీనారాయణ మణెమ్మ (దేవరకొండ): రూ. 1,16,116/- గౌరు వెంకటయ్య వెంకటమ్మ (పోచంపల్లి): రూ. 1,16,116/-

సరాబు ధనంజయ సుకన్య - రాణి (మిర్యాలగూడ): రూ. 1,16,116/-

ఈ సందర్భంగా దేవాలయ కమిటీ మాట్లాడుతూ, భగవంతుని కృపతో దేవాలయ నిర్మాణం సకాలంలో పూర్తి కావాలని ఆకాంక్షించారు. దాతలందరిపై శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం నిరంతరం ఉండాలని, వారు ఆశించిన కోరికలు నెరవేరాలని, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం:

## దేవరకొండ ఆర్డీఓ పద్మప్రియ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల నుండి వచ్చిన వినతులతో కొనసాగింది. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ వారపు ప్రజావాణిలో మొత్తం 9 అర్జీలను స్వీకరించినట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిలో:రెవెన్యూ సమస్యలు: విద్యాశాఖ సంబంధిత సమస్యలు: నెట్‌వర్క్ సమస్యలు: తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో సిగ్నల్ సమస్యపై స్థానికులు ఒక ఫిర్యాదును ఆర్డీఓకు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్డీఓ పద్మప్రియ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదుల కోసం ప్రతివారం నిర్వహించే ఈ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ కోరారు.




# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ కొరకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. గ్రామంలో మత్తు పదార్థాల నివారణకు విద్యార్థులు సహకరించాలని తెలిపారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు నవిన్, అంగన్వాడీ టీచర్లు కవిత,సవిత, శకుంతల,కొండలమ్మ,స్వర్ణ కుమారి,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గా కత్తి రవీందర్ రెడ్డి

నాంపల్లి నీలగిరి వార్త జూన్ 22:



మండలంలోని ఒంటెద్దుగూడెం గ్రామానికి చెందిన రెండోసారి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా కత్తి రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేతకి కృతజ్ఞతలు తెలిపారు రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీనీ ముందుకు తీసుకెళ్తామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రోడ్డు రవాణా శాఖ అధికారి మృతి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



రోడ్డు ప్రమాదంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి వెంకన్న మృతి. వెంకన్న ఆర్టీవో కార్యాలయం ముందు తనిఖీలు చేపడుతున్న క్రమంలో అతివేగంతో వచ్చిన టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వెంకన్న అక్కడికక్కడే మృతి చెందాడు. ఆర్టీవో వెంకన్న నెల రోజుల క్రితమే భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వచ్చాడు.

# సైబరాబాద్ మున్సిపల్ కమీషనర్ కు నేతాజీ నగర్ లో మౌలికవసతుల కల్పనకై వినతిపత్రం

## బేరి రామచంద్ర యాదవ్ .

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**



నేతాజీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై బి సి సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరీ రామ చంద్ర యాదవ్ సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన కి నేతాజీనగర్ సమస్యల పరిష్కారం కై సోమవారం రోజు వినతి పత్రం సమర్పించారు. నేతాజీ నగర్ నల్లగండ్ల చెరువు నుండి 33 ఫీట్ల నాలా నిర్మాణం జరుగుతుంది నేతాజీ నగర్ కాలనీలో పేద మధ్యతరగతి కుటుంబాలు జీవిస్తున్నారు నేతాజీ నగర్ రెండు రోడ్లు 33 ఫీట్ల నాలా వెడల్పు కార్యక్రమంలో భాగంగా రోడ్లు 33 ఫీట్లు నాలా వెడల్పులు రోడ్లు పోతున్నాయి కాలనీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టి నాలా కొద్దిగా అటు జరుపుకొని నిర్మించాలని మరి కాలనీలో మురుగునీరు నిలబడి వాసన వెదజల్లుతోంది దుర్వాసన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు 33 ఫీట్ల నాలాకి ఈ ఔట్లెట్ ఇవ్వాల్సిందిగా కోరుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేయాలి కాలనీలోని ప్రధానమైన రోడ్డు సిసి రోడ్లు వేయాలని దాదాపు 3000 మంది పేద మధ్య తరగతి వాళ్ళు నివసిస్తున్నారు కాబట్టి చిన్నపిల్లలకు వృద్ధులకు పార్కు స్థలము లేదు కాబట్టి పార్కును అభివృద్ధి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పైన విషయాలపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కమిషనర్ సానుకూలన స్పందిస్తూ త్వరలోనే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్,నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రసాద్, రాజు, గణేష్, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# రేపు జరిగే ఓబీసీ సభను జయప్రదం చేయండి .. ప్రభాకర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ 12 సంవత్సరాల విజయోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా కార్యక్రమన్ని జయప్రదం చేయాలని ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ తెలిపారు. బుధవారం సాయంత్రం 6:00 గంటలకు మదీనా గూడ భూమీ బ్యాంక్వెట్స్ లో నిర్వహించనున్న సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు ఆలే భాస్కర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ అతిథులు గా ములుగు జిల్లా ఇంచార్జ్ కొర్డాల నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, అజిత్ కుమార్ లు హాజరవుతున్నట్లు కావునా అన్ని ఓబీసీ కులాల సంఘాల నాయకులు, ప్రతినిధులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరనీ కోరారు.

# గంగ్యాడ గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించిన

## చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం

## గ్రామ సర్పంచ్. దోసాడ మల్లేశం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని గంగ్యాడ గ్రామంలో మన ప్రియతమ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో. ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో కలిసి గ్రామానికి 15లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో ముఖ్య అదితి గా బీజేపీ చేవెళ్ల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు. కేఎస్. రత్నం మాట్లాడుతూ. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా ఈ సిసి రోడ్లు నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు గ్రామ అభివృద్ధి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంటేనే సాధ్యమని అన్నారు భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు సీసీ రోడ్డు పని ప్రారంభించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు అని చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో.వారితో పాటు గ్రామ.ఉప సర్పంచ్ బి . హరీశ్వర్ రెడ్డి . వార్డ్ మెంబెర్స్ బీజేపీ మండల అధ్యక్షులు యస్.చంద్రకాంత్,బీజేపీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు రమేశ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బి గాలయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి,బీజేపీ కార్యదర్శి మహేందర్, బూత్ అధ్యక్షులు అశోక్, సీనియర్ నాయకులు యు.మల్లేష్, బందెయ్య నరసింహాచారి గోపాల్ రెడ్డి, కరుణాకర్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది..





# కొండాపూర్ లో నువానాచురల్ డైమండ్ ఆభరణాలను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ డైమండ్స్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

ముంబై మలబార్ గోల్డ్ డైమండ్స్ తన తాజా న్యాచురల్ డైమండ్ ఆభరణాలకలెక్షన్ నువానూవా ను ఆవిష్కరించింది.ప్రకృతిలో కనిపించే సున్నితమైన ఆకృతులు, నిర్మాణాలు అందమైన స్ఫూర్తి పొందినఈ కలెక్షన్.ప్రకృతి అద్భుతాలను ఆధునిక విలాసవంతమైన శైలితో మేళవించే ప్రత్యేక ప్రయత్నంగా రూపొందించబడింది.గీతలు. తేనెగూడు నమూనాలు. భూమి సహజంగా సృష్టించిన ఆకృతులు జీవంతో నిండిన ప్రకృతి డిజైన్‌ల వంటి తరచుగా మన దృష్టికి అందని సూక్ష్మ అంశాలను ఈ కలెక్షన్ సంబరంగా ప్రతిబింబిస్తుంది. 18టిన్ క్యారెట్ 14 టిన్ క్యారెట్ బంగారంతో రూపొందించిన ఈకలెక్షన్‌లో న్యాచురల్ డైమండ్స్‌ను రంగురంగుల రత్నాలు.సిరామిక్ కలర్ ఎనామెలింగ్ బహువర్ణ రోడియం ఫినిష్‌లతో సమన్వయం చేసి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. నిర్మాణ బలాన్ని, సున్నితమైన అందాన్ని సమతుల్యం చేసే ఈ ఆభరణాలు వివిధ సందర్భాలకు అనువుగా ఉండే ఆధునిక సొగసైన రూపాన్ని అందిస్తాయి. ప్రతి డిజైన్ ప్రకృతి ఆకృతుల వైవిధ్యాన్ని నైపుణ్యపూర్వకమైన హస్తకళ, ప్రవాహమయమైన రూపాలుసమకాలీన సౌందర్యంతో వ్యక్తపరుస్తుంది.మలబార్ గోల్డ్ డైమండ్స్ నువా కలెక్షన్ యొక్క ఈ కొత్త ఎడిషన్, న్యాచురల్ డైమండ్స్ ద్వారా ఆధునిక ప్రకృతి అత్యుత్తమ సృష్టులు ప్రపంచవ్యాప్త డిజైన్ ప్రభావాలను ప్రతిబింబిస్తుంది.ఈ కలెక్షన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి కరీనా కపూర్ సహజమైన సొగసు ఆత్మవిశ్వాసం కాలాతీత ఆకర్షణ, వ్యక్తిత్వం, ఆధునిక స్త్రీత్వం

శాశ్వత విలాసాన్ని వేడుక చేసుకునే ఈ కలెక్షన్ స్ఫూర్తిని అద్భుతంగా ప్రతిబింబిస్తాయి.

మలబార్ గోల్డ్ డైమండ్స్ కొండాపూర్ షోరూమ్‌లో కస్టమర్స్ చేతుల మీదుగా నూవా కలెక్షన్‌ను అధికారికంగా ఆవ్కిరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ వినియోగదారులు ఆభరణాలు ఈ కలెక్షన్‌లోని ప్రత్యేక డిజైన్లు సమకాలీన డైమండ్ ఆభరణాలను ప్రత్యేకంగా వీక్షించారు. ఈ ఆవిష్కరణతో ఈ ప్రాంతంలోని వినియోగదారులకు నూవా కలెక్షన్‌ను పరిచయం ేయడంతో పాటు,నేచురల్ డైమండ్ ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూం స్టాఫ్ కస్టమర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది









## శాసన మండలి సభ్యులు కోదండరాం

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యుత్ తో పాటు నాణ్యమైన భోజనాన్ని కూడా అందించాలి

## చేవెళ్ల శాసనసభ్యులు.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం నవాబ్ పెట్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించే మహోత్సవ కార్యక్రమాన్ని అక్షర చేయుత ట్రస్ట్ మరియు ఎస్. జైపాల్ రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు కోదండరాం, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, శాసనసభ్యులు కాలే యాదయ్య, అక్షర చేయుత ట్రస్ట్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి లు విచ్చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు పారితోషికం తో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి మన ఊరి పాఠశాలను ఆదర్శవంతంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడమే కాకుండా మధ్యాహ్నం నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించేందుకు విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ... విద్యార్థిని, విద్యార్థులు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే వారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకై ప్రభుత్వం ఎన్నో నిధులను ఇవ్వడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం జిల్లాలో 100 పూర్వ ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కేజీబీవీ, గురుకుల, ఆదర్శ పాఠశాలలతో పాటు వివిధ వసతి గృహాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా అల్పాహారాన్ని కూడా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిగమించడానికి ఎంతో తోడ్పాటు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. గతంలో కంటే ప్రస్తుతంమెరుగైన సౌకర్యాలైన ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్, డిజిటల్ ఎడ్యుకేషన్ అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. తల్లిదండ్రులు పిల్లలను విద్య పట్ల మరింత ప్రోత్సాహాన్ని అందిస్తూ మంచి జీవితాన్ని అందించేందుకు తమ వంతు కృషి ఉండాలని కలెక్టర్ సూచించారు. స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ... జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గురుకుల, ఆదర్శ పాఠశాలలు నెలకొల్పడం వల్ల విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అందరూ పూర్తిస్థాయిలో విద్యను అభ్యసిస్తున్నారని ఆయన అన్నారు. 2010వ సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు జ్ఞాపికలను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో మూడు దఫాలుగా ఎమ్మెల్సీగా ఉన్న యాదవ రెడ్డి అధిక నిధులను వెచ్చించి రోడ్ల సౌకర్యం కల్పించడంలో కృషి చేశారని అన్నారు. ప్రస్తుతం రోడ్ల అభివృద్ధికి 10 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, మేడిపల్లి వెంకటయ్య,సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, నవాబు పేట్ సర్పంచ్ గాజులగూడెం నరసింహారెడ్డి, కుమ్మరిగూడెం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గీత సింగ్, నాయకులు. గంజాయి రాములు అర్క తల,గుడిసె రాములు, పర్వేద దశరథ్, చిట్టెపు మల్లారెడ్డి, లక్ష్మణ్ యావాపూర్,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లష్కర్ గూడ బ్రిడ్జి నిర్మాణం పనులను త్వరితగతిన చేపట్టాలని బిఆర్ఎస్ నిరసన

**అబ్దుల్లా పూర్ మెట్ నీలగిరి వార్త :**



అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని లస్కర్ గూడ బిడ్జీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.లస్కర్ గూడ మాజీ ఎంపిటిసి సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో లస్కర్ గూడ బ్రిడ్జి నిర్మాణానికి రూపాయలు 6.40 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనులను కొనసాగకుండా అడ్డుకుంటుందని ఆరోపించారు. వర్షాకాలంలో వాగు ఉధృతంగా పెరగడంతో ఈ ప్రాంతం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో వాగులో గతంలో ఈ వాగులో ఇద్దరు కొట్టుకోకపోయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడాలని ఉద్దేశంతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉద్దేశంతో ప్రజలు అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నిధులు మంజూరు చేసి నప్పటికి ప్రస్తుత ప్రభుత్వం పనులను పూర్తి చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి నాలుగు సార్లు వచ్చినప్పటికీ నియోజకవర్గం అభివృద్ధి జరగలేదని స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రాంతా అభివృద్ధిపై దృష్టి సాధించకుండా మంత్రి పదవి ఆశతో కాలం గపుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై స్పందించి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేయాలని సూచించారు. లస్కర్ కూడా మజీద్పూర్ గుంతపల్లి అనాజ్పూర్ ప్రజల రాకపోకలకు బ్రిడ్జి అత్యంత కీలకమని, రానున్న వర్షాకాలం న దృష్టిలో ఉంచుకొని వెంటనే నిర్మాణం పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బండ రావిరాల, చిన్న రావిరాల ప్రాంతాలలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచనలు వెంటనే విరమించుకోవాలని కోరారు .ఇప్పటికే మూసీ క్రషర్ మిల్లుల కాలుష్యంతో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని అన్నారు. అనంతరం బ్రిడ్జిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. బిఎస్పీ పార్టీ మద్దతు ప్రకటించింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పేట మండల అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్, జక్కుడి రామి రెడ్డి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, పూజారి చక్రవర్తిగౌడ్, కిరణ్ కుమార్ గౌడ్ మొగోల్ల జీవన్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్ పలు గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లుపేట చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన కామారెడ్డి ఇంచార్జ్ ఎస్పీ, నిజామాబాద్ పోలీస్ కమిషనర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సోమవారం ఉదయం సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లుపేట చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని కామారెడ్డి ఇంచార్జ్ ఎస్పీ, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ సందర్శించి, పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. నిజామాబాద్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న మహేంద్ర ఎక్స్‌యూవీ–300 కారు అదుపుతప్పి, ఎదురుగా కామారెడ్డి నుండి నిజామాబాద్ వైపు వస్తున్న హ్యుందాయ్ ఆరా కారును బలంగా ఢీకొంది. ఈ దురదృష్టకర ఘటనలో రెండు కార్లలో ప్రయాణిస్తున్న పలువురు వ్యక్తులు గాయపడ్డారు. పోలీసుల తక్షణ స్పందన. అదే మార్గంలో వెళ్తున్న పోలీస్ కమిషనర్ ప్రమాదాన్ని గమనించి, వెంటనే తమ కాన్వాయ్‌ను ఆపి సహాయక చర్యలను పర్యవేక్షించారు. గాయపడిన క్షతగాత్రులను వెంటనే అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రికి తరలించి, వారికి మెరుగైన వైద్య చికిత్స అందేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై ఏర్పడిన ట్రాఫిక్ అంతరాయాన్ని నివారించేందుకు, పోలీస్ కమిషనర్ స్వయంగా పర్యవేక్షించి, ప్రమాదానికి గురైన వాహనాలను రహదారి పక్కకు తొలగించేలా చర్యలు చేపట్టారు. తద్వారా ట్రాఫిక్‌ను తక్షణమే పునరుద్ధరించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి, వేగంగా సహాయక చర్యలు చేపట్టినందుకు గాను పోలీస్ కమిషనర్ వారిని అభినందించారు.





# విమర్శలు చేయటమే గజ్జలకాంతం పని..!!

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రాజకీయాల్లో విమర్శలతోనే కాలం గడుపుతున్న వ్యక్తిగా గజ్జలకాంతంపై పలువురు మండిపడుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా, ప్రతి అంశాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం ఆయనకు అలవాటైందని ఆరోపిస్తున్నారు.స్థానిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల సంక్షేమం వంటి అంశాలపై నిర్మాణాత్మక సూచనలు చేయకుండా కేవలం విమర్శలు చేయడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రతి ప్రెస్ మీట్ లో బి ఆర్ఎస్ పార్టీని విమర్శించటమే లక్ష్యంగా పెట్టుకొని లక్షల కోట్లు సంపాదించుకున్నారని మాటలే మాట్లాడుతూ, ఎలాంటి ఆధారాలు చూపియకుండా ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్నాడు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టకుండా మీడియా ముందు ఆరోపణలు చేయడం ద్వారా ప్రచారం పొందాలని చూస్తున్నారనే,అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజా ప్రతినిధులు, అధికారులు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించకుండా వాటిలో లోపాలే వెతకడం సరైన రాజకీయ సంస్కృతి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. విమర్శలు అవసరమే అయినా, వాటికి ప్రత్యామ్నాయ సూచనలు, ప్రజలకు ఉపయోగపడే పరిష్కారాలు కూడా ఉండాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.ప్రజా సమస్యలపై పోరాడటంలో కంటే రాజకీయ విమర్శలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్న గజ్జలకాంతం వైఖరిపై స్థానికంగా చర్చ జరుగుతోంది. విమర్శలతో కాకుండా ప్రజల కోసం పనిచేసి తన ప్రత్యేకతను నిరూపించుకోవాలని పలువురు కోరుతున్నారు.



## మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావును పరామర్శించిన ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు

**అమలాపురం, జూన్ 22 నీలగిరి వార్త:**

మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు రెండో కుమారుడు వర ప్రసాద్ అనారోగ్యంతో మరణించగా, సోమవారం గొల్లపల్లి ని రావులపాలెంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ రావు పరామర్శించి వర ప్రసాద్ని చిత్ర పటానికి పూలమాలలు అర్పించి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.సీనియర్ జర్నలిస్ట్ లు కడలి రాజు, కడలి సూరిబాబు గొల్లపల్లి సూర్యారావు ను పరామర్శించారు.

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించడం, ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించడం గురించి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగారపు రజినీకాంత్ మాట్లాడుతూరాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు అనేక ఎదుర్కొంటున్నారని అన్నారు, ప్రభుత్వం జూన్ 12 నాటికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర సౌకర్యాలను అందజేస్తామని ప్రకటించింది. అయితే పాఠశాలలు ప్రారంభమై చాలా రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు పూర్తిస్థాయిలో అందలేదు. పాఠ్యపుస్తకాలలో కూడా కొన్ని టైటిల్స్ అందుబాటులో లేవు.అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలులో అనేక సమస్యలు కొనసాగుతున్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం కష్టంగా మారింది. అక్షయపాత్ర, ఇస్కాన్, మన్నా వంటి సంస్థల ద్వారా అందిస్తున్న భోజనం నాణ్యతపై కూడా పలు ప్రాంతాల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలి.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయి. పుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్టులు, టైలు, షూలు, సాక్సులు తదితర వస్తువులను విద్యార్థులపై బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నారు. పాఠశాలలకు ఆకర్షణీయమైన పేర్లు జోడించి ప్రచారం చేస్తూ నర్సరీ స్థాయి నుంచే లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతున్నాము.అదేవిధంగా రాష్ట్రంలోని సుమారు 27,000 ప్రభుత్వ పాఠశాలలను 4,000 పాఠశాలలుగా కుదించే ప్రతిపాదన ప్రభుత్వ విద్యా వ్యవస్థకు నష్టం కలిగించే ప్రమాదం ఉంది. కాబట్టి పాఠశాలల సంఖ్యను తగ్గించకుండా జనాభా ప్రాతిపదికన కొత్త ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి, ఇప్పటికే ఉన్న పాఠశాలలను బలోపేతం చేయాలని కోరుతున్నాము.వెంటనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వెంటనే యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందజేయాలి,మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి నాణ్యమైన భోజనం అందించాలి, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే చట్టాన్ని వెంటనే అమలు చేయాలి, పాఠశాలల ద్వారా పుస్తకాలు, యూనిఫాంలు తదితర వస్తువుల బలవంతపు విక్రయాలను అరికట్టాలి, ప్రభుత్వ పాఠశాలలను మూసివేయకుండా జనాభా ప్రాతిపదికన కొత్త పాఠశాలలను ఏర్పాటు చేయాలి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యులు కడరి శివ, ముబారక్, గర్ల్స్ నాయకులు స్నేహిత, ఆఫియా నాయకులు ఆదిత్య, వరుణ్, అనీష్, జస్వంత్, అక్షయ్, వినీత్ ,హరి చరణ్, వివేక్, మణిదీప్, రీషి కుమార్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.







## ఇస్లాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన 5వ వార్డు కౌన్సిలర్ లావణ్య - డాక్టర్ శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి ఇస్లాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన 5వ వార్డు కౌన్సిలర్ లావణ్య – డాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులను అడిగి వారి సమస్యలను గురించి తెలుసుకున్నారు. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులనీ,దేశం గర్వించదగ్గ పౌరులను తయారు చేసే పాఠశాల దేవాలయం లాంటిదని అన్నారు.ఈ సందర్భంగా టీచర్లను అడిగి పాఠశాల స్థితిగతుల గురించి తెలుసుకున్నారు.అదే విధంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని , నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల తల్లిదండ్రులలో భరోసాను నింపాలని కోరడం జరిగింది ఇచట స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## డిఎస్సి 2025 మెరిట్ లిస్టు క్యాటగిరి వైజ్ కట్ ఆఫ్ మార్కులు విడుదల చేయాలని నిరసన కార్యక్రమం

### ౙ కలెక్టరేట్ వద్ద బీఎస్పీ ధర్నా

**అమలాపురం, జూన్ 22 నీలగిరి వార్త:**

2025 డిఎస్సి నియమకంలో రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది డీఎస్సీనిరుద్యోగ అభ్యర్థులు అయామయానికి గురయ్యారని కులాల వారీగా రిజర్వేషన్లు ఇవ్వకుండా జనరల్ కేటగిరికి చెందిన అభ్యర్థులకు అధిక శాతం ఉద్యోగ నియమకాలు ఇవ్వటం వలన రిజర్వేషన్ కు సంబంధించిన కులాల అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని ఎస్సీ.ఎస్టీ.బీసీ మైనార్టీ, నిరుద్యోగ యువకులు మెరిట్ వచ్చినప్పటికీ వారిని జనరల్ కేటగిరిలో చూడకుండా రిజర్వేషన్ ప్రకారం మాత్రమే ఉద్యోగ నియమకాలు ఇవ్వడం జరిగిందని,రిజర్వేషన్ కులాలకు చెందిన అభ్యర్థులకు మెరిట్ లిస్టులో వస్తే వారిని జనరల్ కేటగిరిలో చూడాలని ఆ విధంగా చూసినట్లయితే తిరిగి రిజర్వేషన్ కేటగిరి లో కూడా మిగతా వారికి అవకాశం వస్తుందని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పును లెక్క చేయకుండా కూటమి ప్రభుత్వం మెరిట్ లిస్టును విడుదల ఇవ్వకుండా నియమక పత్రాలు వాట్సాప్ ద్వారా పంపించి గోప్యంగా డీఎస్సీ నియామకం ఇవ్వడం జరిగింది.దీనిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్లో ఉన్న అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన ప్రదర్శన జరిపి కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వారికి మెమొరండం సమర్పించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బూసి జాన్ మోషే జిల్లా ఇన్చార్జ్ కుసుమ వెంకటేశ్వరరావు జిల్లా కోశాధికారి కాండ్రేగుల గంగరాజు కార్యదర్శి కోణాల ప్రకాష్ అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొలమూరి మోహన్ బాబు కోలా త్రిమూర్తులు వాకపల్లి హరీష్ అమలాపురం అధ్యక్షులు పేయ్యల ప్రతాప్ కుమార్ ముమ్మిడివరం భీమేష్ కొత్తపేట అధ్యక్షులు గుత్రపు కొత్తయ్యగన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు తాడి రాంబాబు రాజోలు అధ్యక్షులు నెల్లి ప్రసాదరావు ఆకుమర్తి భూషణం జనపల్లి సత్యానందం నెల్లిబాలు జెడిఎస్ రాజు. కుసుమ శ్రీను, పులపర్తిచందుకురాటిచంద్రరావు మోకా శ్రీను, భూపతి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పిల్లంకలో ముగిసిన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

### విగ్రహాలు ప్రతిష్టించిన "పరిపూర్ణానంద స్వామి"

### భక్తులకు మహా అన్నదానం

**తాళ్లరేవు, జూన్ 22 నీలగిరి వార్త:**

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం గౌతమీ గోదావరి నదీ తీరాన ఉన్న పిల్లంక గ్రామంలో పునరఃనిర్మించిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయలో నవగ్రహ సహిత శిఖర, ధ్వజ, యంత్ర విగ్రహ ప్రతిష్ట సోమవారం వైభవంగా నిర్వహించారు. శ్రీ పీఠం వ్యవస్థాపకులు పరిపూర్ణానంద స్వామిజీ ఈ ప్రతిష్టా కార్యక్రమాలను వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య శాస్త్రోక్తంగా జరి పారు. ఈ నెల 17 తేదీన ప్రారంభమైన ఈ ప్రతిష్టా మహోత్సవాలు ప్రతిరోజు వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరాఘాటంకంగా సాగాయి. ఆలయ నిర్మాణ కర్త వేలూరి వెంకట కామేశ్వర శర్మ(కాశిబాబు) ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ప్రత్యేక యాగశాలలో గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త సాగి భీమేశ్వర రాజు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. విగ్రహ ప్రతిష్టా కార్యక్రమానికి ముందు పరిపూర్ణానంద స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. చేపట్టిన పని పట్ల దృఢ సంకల్పం ఉంటే ఎంతటి కార్యమైనా సాధించవచ్చు అని ఆలయ నిర్మాణము, విగ్రహ ప్రతిష్ట చేపట్టిన నిర్మాణకర్త వేలూరు కామేశ్వర శర్మ పట్టుదల రుజువు చేసిందన్నారు. భగవంతుని పట్ల అందరూ పూర్తి విశ్వాసం ఉండి ధ్యానించాలన్నారు. కాకినాడ శ్రీపీఠంలో జరిగే అమ్మవారి కార్యక్రమాలకు భక్తులందరూ హాజరుకావాలని ఆయన కోరారు. అనంతరం ఆలయంలో విగ్రహాలను, పీటలపై కూర్చున్న దంపతులతో కలసి ఆయన ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం కలన్యాసములు శాంతి కళ్యాణం నిర్వహించారు. గో దృష్టిలో భాగంగా గోవు దర్శనం అయిన తర్వాత భక్తులు వల్లి దేవసేన సమేత సుబ్ర హ్మణ్య స్వామి నిదర్శించుకున్నారు.కనుమూరి దంపతులచే మహా అన్నదానం: విగ్రహ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా పిల్లంక గ్రామస్తులు అన్నదాత కనుమూరి సీతారామ రాజు దంపతులు, కనుమూరి శ్రీనివాస రాజు దంపతులచే వేలాది మందికి మహా అన్నదానం నిర్వహించారు. దాతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే పొన్నడ వెంకట సతీష్ కుమార్, వైకాపా సీఈసీ సభ్యులు పితాని బాలకృష్ణ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# జువెలర్స్ లో వడ్డీకి కుదవ పెట్టిన వస్తువులను వారికి తెలియకుండానే అమ్ముకున్న యజమాని

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

న్యూ శ్రీరామ జ్యువెలర్స్ లో బంగారం,వెండి, కుదువ పెట్టి మిత్తికి డబ్బులు తీసుకుంటే పెట్టినవారికి తెలియకుండానే అమ్ముకోవడం జరిగిందని బాధితులు నీలావతి సురేష్, గుగులోత్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జే.పి.ఎన్ రోడ్డులో చోటు చేసుకుంది. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని భవానిపేట తండా గ్రామానికి చెందిన గుగ్లోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ న్యూ శ్రీరామ జ్యువెలర్స్ నమ్మకముతో బంగారం వెండి కుదువ పెట్టి మిత్తికి డబ్బులు తీసుకొని కడుతుండేవారిమని, గత నాలుగు సంవత్సరాల క్రితం అర తులం బంగారం పుస్తెలతాడు, 16 తులాల వెండి పెట్టి కుదువ మిత్తికి 17 వేల రూపాయలు తీసుకోవడం జరిగిందని డబ్బులు కట్టడానికి వస్తే బంగారం వెండి అమ్మి వేసిన ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని అంటున్నాడని తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం సిర్నాపల్లి స్టేషన్ తండా గ్రామానికి చెందిన నీనావత్ సురేష్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం అర తులం బంగారం పుస్తెలతాడు, అర తులం బంగారు కమ్మలు, 32 తులాల వెండి కుదువ పెట్టి వడ్డీకి 39 వేల రూపాయలు తీసుకోవడం జరిగిందని, డబ్బులు కట్టి తీసుకోవడానికి వచ్చామని తెలిపారు. షాప్ యజమాని శంకర్ ను అడుగుతే బంగారం వెండి అమ్మి వేయడం జరిగింది ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్నాడని అన్నారు. బంగారం కుదువ పెట్టినప్పుడు మాకు తెల్ల కాగితం మీద రాసి ఇవ్వడం జరిగిందని ఇందులో షాప్ పేరు కూడా లేదని తెలిపారు. నమ్మినందుకు మమ్ములను మోసం చేశాడని తెలిపారు. దయచేసి నాకు న్యాయం చేయగలరని పోలీసులను వేడుకున్నారు.








# ప్రజావాణిలో 125 దరఖాస్తులు స్వీకరణ





## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి : ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, మొత్తం 125 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, పింఛన్లు, రెవెన్యూ తదితర అంశాలకు సంబంధించిన వినతులు ప్రజావాణిలో అందాయని, దూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రాకుండా ఆయా డివిజన్ పరిధిలో తమ అర్జీలను సమర్పించి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వి గిరి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జెడ్పి సీఈవోచందర్, డిఆర్ఓ పాండు జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

## జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో రైతులకు యూరియా ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు సాగు చేస్తున్న పంటల విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతోందన్నారు. దీనివల్ల ఎరువుల సమాన పంపిణీతో పాటు అక్రమ నిల్వలు, మళ్లింపులను అరికట్టడం సాధ్యమవుతోందని పేర్కొన్నారు.గత వానాకాలంతో పోలిస్తే ప్రస్తుతం వరి నాట్లు నమోదైన విస్తీర్ణం తక్కువగా ఉన్నప్పటికీ రైతులు ముందస్తుగా యూరియాను కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గత ఏడాది ఇదే సమయానికి 5,571 ఎకరాల్లో వరి నాట్లు నమోదుకాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 250 ఎకరాల్లో మాత్రమే నాట్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. అయినప్పటికీ గత ఏడాది ఇదే తేదీ నాటికి 2.37 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేయగా, ఈ ఏడాది 2.64 లక్షల బస్తాలను రైతులు కొనుగోలు చేశారని వివరించారు.జిల్లాలో ప్రస్తుతం 0.65 లక్షల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, అదనంగా అవసరమైన మేరకు నిల్వలను నిరంతరం సమకూరుస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో వరి నర్సరీలు పెంచబడిన నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని,

రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల బస్తాలకు పైగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ తగిన నిల్వలను అందుబాటులో ఉంచుతోందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు గురికాకుండా అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ-2026 ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

## ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావాలి : జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 కార్యక్రమంపై సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు గణన పత్రాలు పంపిణీ చేసి, ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఓటర్లు గణన పత్రాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓలకు అందజేయడంతో పాటు తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జూలై 31, 2026న ముసాయిదా ఓటరు జాబిా ప్రచురించబడుతుందని, అనంతరం అందిన అభ్యంతరాలు, దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా పాల్గొని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. అలాగే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు వీలైనంత త్వరగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో ఎన్.వై.గిరి, తహసీల్దార్ హిమబిందు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# హాలో ఉప సర్పంచ్ ఛలో హైదరాబాద్ కోనరావుపేట మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల సంఘం పిలుపు కోనరావుపేట మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ 25 జూన్ ఉపసర్పంచ్ ఛలో హైదరాబాద్ ధర్నా చౌక్ ఇందిరా పార్క్ ఉదయం 10 గంటలకు డిమాండ్స్ ఉపసర్పంచ్ చెక్ పవర్ పై వస్తున్న వార్తలను ప్రభావం ఖండించాలి తేదీ: 25 జూన్ సమయం: ఉదయం 10:00 గంటలకు స్థలం: ఇందిరా పార్క్, ధర్నా చౌక్, హైదరాబాద్ ప్రధాన డిమాండ్లు: ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌పై వస్తున్న ప్రతికూల వార్తలు, ప్రచారాలను ప్రభుత్వం వెంటనే ఖండించాలి.ఉపసర్పంచ్‌లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం ప్రకటించాలి. వార్డు సభ్యులకు నెలకు రూ.3,000 గౌరవ వేతనం ప్రకటించాలి. గ్రామ పంచాయతీలలో ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల హక్కులు మరియు గౌరవాన్ని పరిరక్షించాలి ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము అని తెలిపారు ఇచట ఉప సర్పంచ్ పోరం అధ్యక్షులు లంబ రాజు ఉప అధ్యక్షులు గంగారాం సంపత్ ప్రధాన కార్యదర్శి తిక్కల నవీన్ కుమార్ ఉపసర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు .



# 91 లక్షల ధాన్యం స్కాం కాదు.. రూ.5-6 కోట్ల కుంభకోణం: బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలి..

**నీలగిరి వార్త ప్రతినిధి**

టీఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భారీ కుంభకోణం చోటుచేసుకుందని, ఇది కేవలం రూ.91 లక్షల ధాన్యం స్కాం మాత్రమే కాకుండా రూ.5 నుంచి రూ.6 కోట్ల వరకు జరిగిన భారీ అవినీతి వ్యవహారమని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జిల్లా ఇంచార్జ్ మజీద్ ఆరోపించారు. ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్న రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు సహా అందరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.సోమవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మజీద్ మాట్లాడుతూ.. ధాన్యం అక్రమ రవాణా కేసులో పోలీసు శాఖ ఆరుగురిని అరెస్టు చేసి రూ.14.16 లక్షల నగదును స్వాధీనం చేసుకోవడం, బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.46.21 లక్షలను సీజ్ చేయడం అభినందనీయమన్నారు. అయితే ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు సూత్రధారులను కూడా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని తూకం వేయడం, రైతుల వివరాల ధృవీకరణ, ట్రాక్ షీట్ జారీ, గోదాంలలో నమోదు, ఆన్‌లైన్ అప్‌డేట్ తదితర పకడ్బందీ ప్రక్రియల అనంతరమే రైతులకు బ్యాంకుల ద్వారా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ఇంత కట్టుదిట్టమైన వ్యవస్థ ఉన్నప్పటికీ భారీ స్థాయిలో ధాన్యం కుంభకోణం జరగడం దారుణమని, దీనివల్ల రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కుంభకోణంలో రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు సహా మరికొందరు వ్యక్తులు ఉన్నారనే ప్రచారం జరుగుతోందని, వివిధ పత్రికల్లో కూడా కథనాలు వెలువడుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులందరిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ అధినేత కవితక్క నాయకత్వంపై మజీద్ విశ్వాసం వ్యక్తం చేశారు. పాంచజన్యం పథకాల ద్వారా ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి-ఉద్యోగాలు, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధికి కవితక్క కృషి చేస్తున్నారని తెలిపారు. కవితక్క ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతుల సమస్యల పరిష్కారానికి అన్ని కార్యాలయాల్లో ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి, ప్రత్యేక అధికారులను నియమించి రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ సమావేశంలో కదిరే భాస్కర్, సయ్యద్ జావిద్, ఓర్సు అశోక్, బైరి రాజేష్, సయ్యద్ మౌలా, తోట కనకయ్య, అంతర్పుల బాబు, బండి శ్రీహరి, మండేపల్లి రవి తదితర నాయకులు పాల్గొన్నారు.




# నగదు రహిత సమాజమే లక్ష్యం

## డిఆర్డిఓ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నసురుల్లాబాద్ మండలంలో గల కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో డ్వాక్రా గ్రూపు సంఘాల మహిళలకు ఫైనాన్షియల్ లిటరసీ అనే అంశంపై ఆరు రోజుల శిక్షణ తరగతులను డిఆర్డిఓ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు మరియు పొదుపు సంఘాలలో ఉన్న మహిళలకు నగదు రహిత సమాజం అనే అంశాలపై రోజుల శిక్షణను అర్సేటి సంస్థ ద్వారా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రాజయ్య, ఏపిఎం నాగరాజు, ఆర్సెటి సంస్థ డైరెక్టర్ అమర్ సింగ్, అధ్యాపకులు సూర్య తేజ, జీవన్ నాయక్, సంస్థ ప్రతినిధులు, శిక్షణార్థులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ఆపేందుకు పెద్ది కుట్రలు.

## మండల పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



నియోజకవర్గంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఓర్వలేక అనవసర వివాదాలకు తెర లేపుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్ విమర్శించారు. సోమవారం మండల పరిధిలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతుల విద్యుత్ సమస్యలు, గ్రామీణ మౌలిక వసతులను విస్మరించిన నాయకులు ఇప్పుడు సబ్ స్టేషన్ నిర్మాణాన్ని వ్యతిరేకించడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషితో ఆరు సబ్ స్టేషన్లు మంజరై రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించే దిశగా చర్యలు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఇప్పల తండలో ప్రతిపాదిత సబ్ స్టేషన్ వల్ల రైతులకు లో- వోల్టేజ్ సమస్యలు తీరడంతో పాటు పలు గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. శీతల భవాని గుడి పేరుతో అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. గుడి పక్కనే స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ ఏర్పాటైనప్పుడు మౌనంగా ఉన్న వారికి ఇప్పుడు మాత్రమే గుడి గుర్తుకు రావడం రాజకీయ స్వార్థానికి నిదర్శనం అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసి తీరుతామని, గుడి పవిత్రతకు ఎలాంటి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని అన్నారు.

# వరంగల్ లో కొన్ని బ్యాంకులు మహిళా రుణాలను విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

## 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



తెలంగాణ రాష్ట్రంలోని మహిళా గ్రూప్ సభ్యులందరి నీ ఆర్థికంగా నిలదొక్కడానికి ప్రతి ఒక్క మహిళను కోటీశ్వరులను చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొంటుంటే వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న మహిళ పొదుపు గ్రూప్ సభ్యులు చిరు వ్యాపారస్తులు బికార్లుగా తయారయ్యే అవకాశం ఉందని 40 వ డివిజన్ మాజీకార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. వరంగల్ లోని కెనరా బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వలన నాలుగు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్న అర్హత గల పొదుపు గ్రూపులకు చిరు వ్యాపారస్తులు తీసుకున్న రుణములు సక్రమంగా బ్యాంకులో జమ చేసిన అటువంటి వారికి రుణములు మంజూరు చేయడం లేదన్నారు బ్యాంక్ అధికారులు అలసత్వం ప్రదర్శించడం వలన అర్హులైన పొదుపు గ్రూపుసభ్యులు చిరు వ్యాపారస్తులు ఆర్పీలు ప్రతిరోజు బ్యాంకుల చుట్టూ తిరగవలసి వస్తుందని ఆయన అన్నారు దరఖాస్తు చేసుకున్న పొదుపు గ్రూపు లకు చిరు వ్యాపారస్తులకు వెంటనే బ్యాంక్ అధికారులు రుణములు ఇవ్వడానికి మహానగరపాలక సంస్థ కమిషనర్ మెప్మా అధికారులు తగు చొరవ చూపాలని మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు.

# ఇటీవల మరణించిన ఎలగందల అమృత స్మార్గ వృద్ధాశ్రమం నిర్వాహకుడు.

## ఎలగందల లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి.

## ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన.

## బిజెపి జిల్లా నాయకులు కర్నే రవీందర్.


వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



సోమవారం శంభునిపేట గవిచర్ల క్రాస్ రోడ్ ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమం ఎలగందుల లక్ష్మీనారాయణ గత 25 సంవత్సరాలుగా వృద్ధాశ్రమాన్ని నడుపుతున్నారు. లక్ష్మీనారాయణ ఉపాధ్యాయునిగా పనిచేసేవారు వారు పదవి విరమణ పొందిన తరువాత ఆశ్రమం ఏర్పాటు చేసి వయోవృద్ధులకు ఎనలేని సేవలు చేశారు. వారి నిస్వార్థ సేవలను గుర్తించి సామాజికవేత్తగా ఎన్నో అవార్డులను పొందినారు. లక్ష్మీనారాయణ నాలుగు రోజుల క్రితట అనారోగ్యంతో మరణించినారు వారి బాడినీ కాకతీయ మెడికల్ కాలేజీ వాళ్లకు అందజేసినారు అది తెలుసుకొని కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్ బిజెపి జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఎంసెట్ కౌన్సిలింగ్- ప్రారంభం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎంసెట్ (ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ) ప్రవేశాల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కౌన్సిలింగ్ సోమవారం ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు ఈ నెల 26 వరకు కళాశాలలో కౌన్సిలింగ్ సేవలు అందుబాటులో ఉంటాయి.కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించి, తొలి విద్యార్థికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసి కౌన్సిలింగ్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, అవసరమైన పత్రాలతో నిర్ణీత తేదీల్లో హాజరై కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, అధ్యాపకులు సుధీర్, పుల్ల రమేష్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ లో జరిగే బూత్ లెవెల్ బి ఎల్ ఎ అవగాహన సదస్సుకు విచ్చేసిన రాష్ట్ర నాయకులు .



టీపీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ ఇంచార్జి లకు ఘన స్వాగతం పలికిన.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు



ఎమ్మెల్సీలు జిల్లా నాయకులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్లకు (దీూాలు) అవగాహన కల్పించేందుకు వరంగల్ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# ఉద్యోగులకు 51% పీఆర్సీ వెంటనే అమలు చేయాలి.





## మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు వినతిపత్రం.

## అందజేసిన బత్తిని సుదర్శన్ గౌడ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్-3194 (×చీఖజ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ కోరారు.ఈ సందర్భంగా వరంగల్ పర్యటనకు వచ్చిన ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ , తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర బి.సి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారలను కలిసి వినతిపత్రాలు అందజేశారు.33 నెలలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ నివేదికను వెంటనే విడుదల చేసి, ఉద్యోగులకు 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, ఉద్యోగులు పెన్షనర్లకు రావలసిన అన్ని బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, మాజీ 104 (ఖీణఆూ) ఉద్యోగులకు 15 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఎంహెచ్ఎస్ఆర్‌బీ ద్వారా భర్తీ చేస్తున్న 732 పోస్టుల నియామక పరీక్షల ఫలితాలను ప్రకటించి అర్హులైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందజేయాలని కోరారు.వైద్య ఆరోగ్య శాఖ ఐఎన్ టి యుసి రాష్ట్ర కమిటీ నాయకులకు ముఖ్యమంత్రి తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అపాయింట్‌మెంట్ కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని శ్రీమతి మీనాక్షి నటరాజన్ , బి. మహేష్ కుమార్ గౌడ్ , పొన్నం ప్రభాకర్ గౌడ్ హామీ ఇచ్చినట్లు సుదర్శన్ గౌడ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోత్ వీరేందర్ నాయక్, ఎంజీఎం వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# గీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారం పై దృష్టి సారించండి.

## బల్దియా అదనపు కమిషనర్ జోనా.

## వివిధ విభాగాలకు చెందిన 64 ఫిర్యాదుల స్వీకరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారం పై దృష్టి సారించాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు.సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అదనపు కమిషనర్ తో పాటు వివిధ విభాగాలకు చెంది ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను పరిష్కారనార్థం స్వీకరించారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా

1. టౌన్ ప్లానింగ్......26
2. ఇంజనీరింగ్........19
3. రెవిన్యూ...........07
4. హెల్త్, శానిటేషన్....07
5. 5. నీటి సరఫరా.....05

........................

మొత్తం = 64

........................



ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంచార్జి సి పి రవీందర్ రాడేకర్ పన్నుల అధికారి రామకృష్ణ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి సమ్మయ్య సెక్రటరీ అనిల్ బాబు ఈ ఈ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి కోసం గ్రీవెన్స్ లో సిపిఎం కార్యకర్తల బైఠాయింపు.

## వెంటనే మంచినీటి సమస్య పరిష్కరించాలి.

## సిపిఎం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



ఓరుగంటి సారంగ పాణి నగర్ (ఓ ఎస్ నగర్) లో గత వారం రోజులుగా మంచినీరు రావట్లేదని ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రామన్నపేట ఏరియా కార్యదర్శి అయిన సింగారపు బాబు అన్నారు. సోమవారం గ్రీవెన్స్ సెల్ లో వైఎస్ నగర వాసులతో బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సింగారపు బాబు మాట్లాడుతూ ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల మున్సిపల్ అధికారులు ఉదాసీనత విడనాడాలని కోరారు. మంచినీళ్లు సౌకర్యం కల్పించాలని గత అనేక సందర్భాల్లో మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నా, అనేక వినతి పత్రాలు సమర్పించిన కూడా చేస్తాం, చూస్తాం అంటూ కాలం వెల్లదీస్తున్నారు గాని సమస్య మాత్రం పరిష్కరించట్లేదని విమర్శించారు. సంబంధిత అధికారులకు ఫోన్లు చేసినా కూడా ఆ సంబంధిత అధికారులు ఎత్తకుండా ఉంటున్నారు. పేద ప్రజలు నివసించే వాడల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి తగదని తెలిపారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేటట్లు చూడాలని, లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వల దాసు దుర్గయ్య, ఓ ఎస్ నగర్ కార్యకర్తలు వరమ్మ, మల్లికాంబ, మైదం ఆండాళ్ళు, పద్మ, బిట్టు చంద్రకళ, హసీమ తదితరులు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

# పేదలకు పట్టాలిచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి.

**ఇప్పటికే కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన పేద ప్రజలకు పంచాలి.**

**సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం సిపిఐ ఖిలా వరంగల్ మండల సమితి అద్వర్యంలో తాహాశీల్దార్ కార్యలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా పాల్గొని మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యప్తంగా ఇండ్ల స్థలాల కోసం పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు అవుతున్న ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు, ఇండ్లు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా పేదలకు పంచడానికి కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లను త్వరగా పేద ప్రజలకు పెంచాలని లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకు పంచుతామని హెచ్చరించారు. ఇటీవల పేదల ఇండ్లను కూల్చడం ఏమైనా చర్య అని పేదల ఇండ్లను కూల్చితే ఊరుకునేది లేదని ఈనెల 27న వరంగల్ జిల్లా హనుమకొండ జిల్లా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం ఉంటుందని పేదల నుండి ఇండ్ల స్థలాల కోసం అప్లికేషన్స్ స్వీకరంచి జూన్ 6న ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం దిగివచి పేద ప్రజలకు ఇండ్ల స్థలాల పట్టాలు పంచాలని లేకపోతే భవిష్యత్తులో అనేక పోరాటాల కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, సంగీ ఏలేందర్ జిల్లా సమితి సభ్యులు ఓర్సు రాజు తాళ్ళపల్లి జాన్ పాల్ సుంకరి భవాని బెజ్జంకి యాకాంబ్ర చారి ల్యాదల్ల శరత్ దామేర కృష్ణ చిట్యాల సువర్ణ నల్లతీగల కుమార్ రాచర్ల రాజేందర్ యాకుబ్ డి.సాంబమూర్తి చిరంజీవి దుమాల పద్మ సారంగం శంశుద్ధిన్ తస్లీం తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధే లక్ష్యంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన :-ఎమ్మెల్యే జారె

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**అన్నపురెడ్డిపల్లి,జూన్ 22, నిలగిరి వార్త న్యూస్**

అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు,అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు,

ముందుగా తొట్టిపంపు గ్రామంలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న డైనింగ్ హాల్ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు,అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేశారు, పెంట్లం గ్రామపంచాయతీ పరిధిలోని భాస్కరపురం, కంపగూడెం,నామవరం గ్రామాల్లో రూ.30 లక్షల వ్యయంతో మూడు ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించారు,అనంతరం నరసాపురం గ్రామాలలో రూ.15 లక్షల వ్యయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించనున్న సీసీ రోడ్లు కాంపౌండ్ వాల్ పనులకు శంకుస్థాపన చేశారు, గ్రామపంచాయతీ పరిధిలోని పలు వీధుల్లో రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి విద్యా సంస్థల బలోపేతం మెరుగైన రహదారి సౌకర్యాల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు అనుబంధ సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు......





# ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలం - ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి.



**ప్రతి తప్పనిసరిగా జుఅబఎవతీఫ్అశీఅ ఖీశీతీఎ నింపి ఓటర్ల హక్కులను కాపాడాలి.**

**వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే కాంగ్రెస్ శ్రేణుల లక్ష్యం.**

**ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం.**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ శిక్షణ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు), పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఏడాది క్రితమే రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీ ప్రయత్నాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించి, బీజేపీ చేస్తున్న కుట్రలను దేశం ముందు బయటపెట్టారని అన్నారు. ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎంపీ విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులు సైతం తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలవలేని పరిస్థితిని బీజేపీ సృష్టించిందని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పేర్కొన్నారు.ూ×= పేరుతో ఓటరు జాబితాల్లో మార్పులు చేసి ప్రజల ఓటు హక్కులను హరించే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ స్థాయి కార్యకర్త, దీూా తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి జుఅబఎవతీఫ్అశీఅ ఖీశీతీఎ ను తప్పనిసరిగా సక్రమంగా నింపాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి అక్రమాలు, తొలగింపులు లేదా మార్పులు జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. బీజేపీ కుట్రలను తిప్పికొట్టి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా కృషి




# డీటీవో వెంకన్న పార్థివదేహానికి నివాళులర్పించిన.

**టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భూపాలపల్లి డీటీవో కార్యాలయం ఎదుట విధి నిర్వహణలో ఉన్న డీటీవో వెంకన్నను లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన తెలుసుకొని హనుమకొండలోని డీటీవో వెంకన్న నివాసానికి టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, లివరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ వెంకన్న పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# హనుమకొండ లో ఘనంగా డీసీసీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వరంగల్లో నిర్వహించిన డీసీసీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో ముఖ్య అతిథి గా హాజరవడంఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతంలో డీసీసీ కార్యవర్గం కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కమిటీ పదాధికారులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గంభీరం రిజర్వాయర్‌లో మునిగి యువకుడు మృతి

**విశాఖ/మధురవాడ/ఆనందపురంనీలగిరి వార్త**

**జూన్ 22:**



సూర్యోదయం చూసేందుకు స్నేహితులతో కలిసి ఆనందపురం మండలంలో గల గంభీరం రిజర్వాయర్‌కు వెళ్లిన ఓ యువకుడు ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందాడు.పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, గొట్టుముక్కల శ్రీధర చక్రవర్తి (28) సోమవారం స్నేహితులు జి. ప్రశాంత్, శౌవిక్ చౌదురిలతో కలిసి కారులో గంభీరం రిజర్వాయర్‌కు వెళ్లాడు. వేకువ ఝామున సుమారు 3.30 సమయంలో చేరుకొని మద్యం సేవించి సూర్యోదయాన్ని వీక్షించిన అనంతరం ముగ్గురూ ఈతకు నీటిలోకి దిగారు. ముగ్గురికీ ఈత వచ్చినప్పటికీ, శ్రీధర చక్రవర్తి కొంతదూరం వెళ్లేసరికి అక్కడ నీటి లోతు ఒక్కసారిగా పెరిగింది. దీంతో అతను నీటిలో మునిగిపోయాడు. ఒడ్డున ఉన్న స్నేహితులు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. స్నేహితులు ప్రాణాలతో ఒడ్డుకు చేరగా, శ్రీధర చక్రవర్తి జలసమాధి అయ్యాడు.సమాచారం అందుకున్న ఆనందపురం పోలీసులు, విపత్తు నిర్వహణ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. శ్రీధర చక్రవర్తి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం భీమిలిలోని సీహెచ్‌సీ ఆసుపత్రికి తరలించారు.మృతుడు ఉడా పార్కు సమీపంలో సింధూజ అపార్ట్మెంట్ లో తండ్రితో నివాసముంటున్నాడు. మృతుడి తండ్రి, ఏయూ కెమికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ గొట్టుముక్కల మధు జగన్నాధ రాజు తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించాలని కోరారు.ఆనందపురం సీఐ సీహెచ్. వాసు నాయుడు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ ఎం. హరీష్ దర్యాప్తు చేస్తున్నారు. శవ పంచనామా, పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

# విద్యాసంస్థల అవినీతిని కప్పిపుచ్చుకున్నందుకే కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు..

### బీసీ యువజన సంఘం నాయకులు మాదాసు సంజీవ్...

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

అధికారపార్టీకి చెందిన ప్రైవేట్ విద్యా సంస్థల చైర్మన్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్ పరీక్షలలో అవకతవకలు జరుగాయని దానికి బాధ్యులైన కేంద్ర మంత్రిపై విమర్శలు చేసిన ఆ చైర్మన్ కుకరీంనగర్,నిజామాబాద్ , హైదరాబాద్, అదిలాబాద్ , వరంగల్ జిల్లాలలో అనేక విద్యాసంస్థలు ఉన్నవి అలాంటి విద్యా సంస్థలలో విద్యార్థులకు ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారు అలాగే విద్యార్థులనుతల్లిదండ్రులనుఅనేకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు మరి దానిని ఎందుకు బహిర్గతం చేయలేదని ఈరోజు కరీంనగర్ లో బీసీ సంఘాల కార్యాలయంలో బీసీ సంఘాల సమావేశంలో జిల్లా యువజన సంఘం నాయకులు మాదాసు సంజీవ్ అన్నారు ఈ సందర్భంగా మాదాసు సంజీవ్ మాట్లాడుతూ.. అధికార పార్టీకి చెందిన చైర్మన్ యొక్క టెక్నో పాఠశాలలో కేవలం అడ్మిషన్ ఫీజు 25 వేల రూపాయలు వసూలు చేస్తున్నారు అలాగే ఇతర పాఠశాలలో ఇతర కళాశాలలో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు ఇలా పేద విద్యార్థులను, తల్లిదండ్రులనుదోచుకుంటున్న ఆ విద్యాసంస్థలచైర్మన్ నీట్ పరీక్ష పైమాట్లాడడం విడ్డూరంయొక్క విద్యాసంస్థల చైర్మన్ గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసినారు. విద్యార్థులు తల్లిదండ్రులు నిరుద్యోగులు అందరు కలిసి గెలిపివ్వలేదు ఇలా ఇక్కడ కాకుండా వరంగల్ జిల్లాలో కూడా అక్కడ విద్యా సంస్థ చైర్మన్ కూడా అక్కడ నిరుద్యోగులు, విద్యార్థులు తల్లిదండ్రులు కూడా గెలిపించలేదు ఇలా విద్యాసంస్థల చైర్మన్ లకు రాజకీయాలకు అవకాశాలు ఇవ్వకూడదువిద్యార్థులనుతల్లిదండ్రులను పట్టిపీడించే విద్యాసంస్థల చైర్మన్ లకు ఎలాంటి పదవి ఇచ్చినా ఆ పార్టీకే నష్టం ఇలాంటి వారిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని బీసీ సంఘాల పక్షానకోరుతున్నాం.గతంలో ఎలక్షన్లో పోటీ చేసిన అనంతరం ఆ యొక్క ఖర్చును విద్యార్థులను తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టుకుంటూ ఏకంగా వేలాది రూపాయల ఫీజులను పెంచడం జరిగింది. ఇలాతల్లి దండ్రులను విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ఈ విద్యా సంస్థలయాజమాన్యంపైవిద్యార్థులు




తల్లిదండ్రులు తిరగబడాలని సమావేశం కోరింది అలాగే కేంద్ర ప్రభుత్వంపై విమర్శ చేసిన ఈ అధికార పార్టీకి చెందిన విద్యా సంస్థల చైర్మన్ యొక్క పాఠశాలల ఫీజులపై కళాశాల ఫీజులపై అక్రమ వసూళ్లపై కేంద్ర మంత్రులు దృష్టి పెట్టాలని సమావేశం కోరింది.అధికార పార్టీకి చెందిన విద్యా సంస్థల చైర్మన్ ప్రభుత్వాహనాన్ని ఉపయోగించుకొని తన భవన నిర్మాణానికి నిర్మాణ సామగ్రిని తెచ్చుకున్న విషయం బహిరంగమైంది దీనిపై ఎలాంటి విచారణ జరగలేదు. అలాగే ఈ విద్యాసంస్థలకుసంబంధించిన దానిపై త్వరలో ఇన్కమ్ టాక్స్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నాం పేద విద్యార్థుల సొమ్మును పేద విద్యార్థులకుఅందించేంతవరకు బలహీన వర్గాలను కలుపుకొని ఉద్యమిస్తామని సమావేశం హెచ్చరించింది. కార్యక్రమంలో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నాయకులు ఎడ్ల సురేందర్,దుప్పటపల్లి మురళి ,వాయిల రాజ్ కుమార్ , చింటూ పటేల్ పోకల.విజయ్, సాయి కుమార్, చిట్టీమల్ల సాగర్, నరేష్, పూజిత,సరిత, లావణ్య,సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ టాయిలెట్స్ సౌకర్యం కల్పించండి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 22**

కరీంనగర్ నగరంలోని బస్ స్టాండ్, కోర్ట్ సర్కిల్, టవర్ సర్కిల్, మార్కెట్ ప్రాంతాలు మరియు షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద సరైన పబ్లిక్ టాయిలెట్ సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏ ఐ ఎం ఐ ఎం తరఫున పోటీ చేసిన కార్పొరేటర్ అన్నేమల్ల సురేష్ తెలిపారు.సమస్యపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కి వినతిపత్రంసమర్పించినట్లు తెలిపారు.ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు మరియు వికలాంగులు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.2020లో కరీంనగర్ నగరంలో 40 స్మార్ట్ పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తామని,ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు కేవలం కొన్ని మాత్రమే నిర్మించబడగా, నగరంలోని ప్రధాన రద్దీ ప్రాంతాల్లో ఇంకా సరైన పబ్లిక్ టాయిలెట్ సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. కాబట్టి నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో తక్షణమే స్మార్ట్ పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేసి, వాటిని పరిశుభ్రంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రొండి అరుణ్, ఇస్రార్ అహ్మద్, షాకిర్, పాషా తదితరులు పాల్గొన్నారు.




# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా గుండ్లపల్లి చెందిన దేశవేని దివ్య అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 3,00,000 రూపాయల విలువ గల ఎల్ఓసి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.8012/CMRF-LOC/2026, Dated:20-06-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:16-06-2026
2. LOC Lr.No. 7248/CMRF-LOC/2026, Dated: 08-06-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Deshaveni Divya, C/O Narsaiah, H.No.9-55/2, Gundlapally, JAGTIAL to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.3,00,000/-(Rupees Three Lakh Only) to undergo ANY OTHER LIFE THREATENING CONDITION. in addition to the previous LOC. Dated 08-06-2026.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,
( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Deshaveni Divya,
C/O Narsaiah,
H.No.9-55/2, Gundlapally, JAGTIAL

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.



# చంద్రగిరి పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథిగా హాజరైన ముత్త సంజన మహేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముత్త సంజన మహేష్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు.ఈ కార్యక్రమంలో ఛైర్పర్సన్ సందెల మిరియా ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, అంగన్వాడీ టీచర్ మంద పద్మ పాల్గొన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా సర్పంచ్ ముత్త సంజన మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది అని తెలిపారు.





# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

### హాస్టల్, విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్తంగళ్ళపల్లి లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీమెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లిలోని సిరిసిల్ల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డైనింగ్ హాల్ కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడారు. ఈరోజు ఏ ఏ ఆహార పదార్థాలు వడ్డించారో ఆరా తీశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను పరిశీలించారు.

ఎంతమంది విద్యార్థులు వచ్చారో ఆరా తీశారు. అనంతరం వసతి గదులను, టాయిలెట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ తరగతులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. విద్యాలయాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.







# విత్తన మేళా రైతులకు ఆహ్వానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సాయి కిరణ్ వ్యవసాయ శాఖ అధికారి వేములవాడ ప్రభుత్వ నిర్ణయం మేరకు 23 జూన్ నుండి 30 జూన్ వరకు మారుపాక రైతువేదికలలో విత్తన మేళా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని మరుపాక గ్రామంలో మేళాలో ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉంటాయి. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడింది.



కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా కోరడమైనది.

# మార్కెట్ ఏరియా అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసాన కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### ఐసిడిఎస్ ఏసీడీపీఓ రమాదేవి సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో

### ముఖ్య అతిథిగా 22 వ వార్డు కౌన్సిలర్ ఇప్పపులా మమత అజయ్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మార్కెట్ ఏరియా అంగన్వాడీ కేంద్రం లో సీడీపీఓ సౌందర్య ఆదేశనుసారం 6నెలలు నిండిన బాబు కి అన్నప్రాసన కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఏసీడీపీఓ రమాదేవి సూపర్వైజర్ అంజమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం చిన్నారులకు పోషణ పదార్థాలు ఇవ్వబడును గర్భిణీ స్త్రీలకు బాలాంతాలకు పోషణ ఆహారం అంగన్వాడి కేంద్రంలో ఇస్తున్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో 22 వ వార్డ్ కౌన్సిలర్ ఇప్పపులా మమత అజయ్ మాట్లాడుతూ మన వార్డు లో అందరూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలను చేర్పించాలని వారికి పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ రమాదేవి సూపర్వైజర్ అంజమ్మ ఏన్ఎం సృజన అంగన్వాడీ టీచర్ రజిత ఆయా రేణుక తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్మెంట్ బకాయిలు పిఆర్సి డిఏలు ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుంది

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ జనరల్ జనపాల వెంకటయ్య




రిటైర్మెంట్ బకాయిల పేరుతో ఈ హెచ్ ఎస్ పేరుతో ఇప్పటికీ ఐదు డిఏలు పిఆర్సి మరిపించిన ప్రభుత్వం ఇప్పటికి ఉద్యోగులకు ఐదు డిఏ లు,పిఆర్సి ఇవ్వాల్సి ఉంది. వాటిపై ఇప్పటికి ప్రభుత్వానికి స్పందన లేదు అటు రిటైర్మెంట్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించడం లేదు. మరియు పిఆర్సి ఇవ్వడం లేదు, డిఏలు ఇవ్వడం లేదు.రిటైర్డ్ ఉద్యోగులకు ఏక మొత్తంలో బకాయిలు చెల్లించడం లేదు. కోర్టుకు వెళ్ళనీ రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించారా? 2024 మార్చిఉద్యోగ విరమణ పొందిన వారికి డబ్బులు ఇంకెప్పుడు ఇస్తారు, ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఉద్యోగులకు నిరాశే ఎదురయింది . ఉద్యోగ విరమణ పొంది రెండు సంవత్సరములు దాటిన డబ్బులు రానివారు ఎందరో ఉన్నారు వారు చేసిన అప్పులు తీర్చుకోవడానికి ఒక ఇల్లు నిర్మాణం కొరకు ఇంట్లో పిల్లల పెళ్లి కొరకు డబ్బులు వస్తాయని ఎదురుచూసిన రిటైర్డ్ ఉద్యోగులకు నిరాశ తో కొట్టుమిట్టాడుతున్నారు. ఎంతోమంది డబ్బులకు ఎదురుచూసి ఆవేదనతో ఆరోగ్యాలు పాడై చనిపోయిన వారు చాలామంది ఉన్నారు. అయినా ప్రభుత్వం కోర్టుకుపోయిన వారికే డబ్బులు ఇస్తుందా ...కోర్టుకు వెళ్ళని వారికి డబ్బులు రావా అన్నట్లుగా ప్రభుత్వం ప్రవర్తిస్తుంది .మరి డబ్బులు లేని కోర్టుకు వెళ్లలేని రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బకాయిలు ఇవ్వరా , ఇప్పటికైనా దయచేసి ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు సీరియల్ నెంబర్ వారీగా వారి యొక్క బకాయిలను ఏక మొత్తంలో చెల్లించాల్సి ఉంది. ఏక మొత్తంలో రిటైర్డ్ ఉద్యోగులకు డబ్బులు చెల్లించినట్లయితే వారికి కుటుంబ భారము లేకుండా ఉంటే వారి ఆరోగ్యాలు బాగుంటాయి రిటైర్డ్ ఉద్యోగుల మరణాలు ఆగుతాయి ఇప్పటికైనా ప్రభుత్వం తప్పకుండా రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలను మరియు పి ఆర్ సి ని మరియు డీఏలను చెల్లించాలని ప్రభుత్వాన్ని రిటైర్మెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ జనరల్ జన పాల వెంకటయ్య ప్రభుత్వాన్ని పత్రికాముఖంగా కోరుతున్నారు